ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
భద్రాద్రి కొత్తగూడెం
BHADRADRI KOTHAGUDEM
మంగళవారం, 5 మార్చి 2024
3



	గరిష్ఠం	కనిష్ఠం
ఖమ్మం	34	26
భద్రాద్రి కొత్తగూడెం	36	23



జర్మనీ భాషలో విప్లవగీతం పాడుతున్న ప్రతినిధులు

'మాస్‌లైన్' ఆవిర్భావం శుభ పరిణామం

- నిరంకుశ పాలకులను నిలువరించేందుకే విప్లవ పార్టీల ఐక్యత 4
- ఫాసిజాన్ని అడ్డుకోవటంలో ముందుండాలి
- తొలి రోజు మాస్‌లైన్ ప్రతినిధుల సభలో చర్చలు

సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జాతీయ ప్రతినిధుల మహాసభలు సోమవారం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మాస్‌లైన్ పార్టీ ఆవిర్భావ కారణాలపై చర్చ జరిగింది. జర్మనీ ఎంఎల్ పీడీ పార్టీ ప్రతినిధులు తమ సందేశాలను ఇవ్వడంతో పాటు 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి' అంటూ జర్మనీ భాషలో విప్లవ గీతం ఆలపించారు. మతోన్మాద, నిరంకుశ ధోరణులను అడ్డుకునేందుకు సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆవిర్భావం మంచి పరిణామమని వక్తలందరూ కొనియాడారు.

- ఖమ్మం సంక్షేమ విభాగం



అమరవీరులకు నివాళి అర్పిస్తున్న మాస్‌లైన్ ఆర్గనైజింగ్ నాయకులు







పాత కాపులే ఖరారు

- ఎంపీ అభ్యర్థులను తేల్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- ఖమ్మం నుంచి నామా నాగేశ్వరరావు...
- మహబూబాబాద్ నుంచి మాలోతు కవిత...

ఖమ్మం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఊహించిన విధంగానే ఖమ్మం నుంచి బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి మాలోతు కవిత పేర్లను బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖరారు చేశారు. సోమవారం హైదరాబాదులో రెండు లోక్‌సభ నియోజకవర్గాల సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లా నుంచి ఎంపీ అభ్యర్థులు నామా నాగేశ్వరరావు, మాలోతు కవితతోపాటు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గత ఎన్నికల్లో ఓటమి చెందిన మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, సండ్ర వెంకటవీరయ్య, బానోతు హరిప్రియ, జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, మేయర్ పునుకొల్లు నీరజతోపాటు ఉమ్మడి జిల్లా నేతలు, మహబూబాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమావేశానికి హాజరయ్యారు.

గత లోక్‌సభ ఎన్నికల్లో నామా నాగేశ్వరరావు ఖమ్మం నుంచి 1,68,000 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మహబూబాబాద్ నుంచి కూడా కవిత భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఎంపీగా గెలిచిన నామా బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేతగా తెలంగాణ రాష్ట్ర సమస్యలను, కేసీఆర్ ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా ప్రసంగించడంతోపాటు కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లుల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకున్నారు. ఎంపీగా లోక్‌సభ పక్ష నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు.

2009లో టీడీపీ నుంచి ఖమ్మం ఎంపీగా గెలిచి ఉమ్మడి రాష్ట్రంలో కూడా టీడీపీ లోక్‌సభ పక్షనేతగా నామా వ్యవహరించారు. 2014లో రాష్ట్ర విభజన తరుణంలో తెలంగాణ ఏర్పాటు బిల్లుకు మొదటి ఓటువేసి మద్దతు పలికారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ టీడీపీనుంచి పోటీ చేసి వైసీపీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. 2018లో ఖమ్మం అసెంబ్లీ నుంచి టీడీపీ నుంచి పోటీచేసి కూడా ఓటమి చెందారు.

ఆ తర్వాత 2019లో లోక్‌సభ ఎన్నికల తరుణంలో టీఆర్ఎస్‌లో చేరి ఎంపీగా ఖమ్మం నుంచి భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో మాజీ సీఎం కేసీఆర్ సత్తుపల్లి ఎన్నికల ప్రచార సభలోనే ఖమ్మం నుంచి నామా లోక్‌సభ బరిలో ఉంటారని ఆయన్ను ఈసారి కూడా గెలిపించాలంటూ కోరారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ పరిధిలోని అన్ని ఎమ్మెల్యే స్థానాల్లో బీఆర్ఎస్ ఓటమి చెందింది. సుమారు 2లక్షల70వేల ఓట్ల ఆధిక్యత కాంగ్రెస్‌కు లభించింది. ఖమ్మం ఎంపీగా రెండుసార్లు గెలిచి, రెండు సార్లు ఓటమి చెందిన నామా మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. అయితే నామాకు కాంగ్రెస్ తరపున ప్రత్యర్థి ఎవరనేది ఇంకా తేలాల్సి ఉంది.

ఇక మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత గత లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచారు. ఉమ్మడి జిల్లాలో మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో భద్రాచలం, పినపాక, ఇల్లెందు నియోజకవర్గాలున్నాయి. ఈ మూడు నియోజకవర్గాల్లో భద్రాచలం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ప్రాతినిధ్యం వహిస్తుండగా మిగిలిన రెండు చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. భద్రాచలం ఎమ్మెల్యే వెంకటరావు కూడా రేపోమాపో కాంగ్రెస్‌లో చేరతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది.



పార్టీ మార్పు జరూరు

- కాంగ్రెస్ వైపు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అడుగులు
- మొన్న మేడిగడ్డకు.. నిన్న కేసీఆర్ మీటింగ్‌కు డుమ్మా
- 'కారు'కు గుడ్‌బై చెప్పడం ఖాయమని ప్రచారం



భద్రాచలం, మార్చి 4:భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్‌కు దూరమవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలో భద్రాచలం నుంచి అనూహ్యంగా బీఆర్ఎస్ టికెట్ దక్కించుకున్న ఆయన ఉమ్మడి జిల్లాలోనే బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యేగా నిలిచారు. అయితే రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో భద్రాచలం ఎమ్మెల్యే పార్టీ మారతారని తొలినుంచి ప్రచారం జరుగుతూనే ఉంది. ఈ క్రమంలో వెంకట్రావు తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని స్పష్టం చేస్తూ వచ్చారు. అయినా తరచూ ఆయన పార్టీ మార్పు అంశంపై జోరుగా చర్చ జరుగుతూ ఉంది. ఈ తరుణంలో ఆదివారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి కుటుంబ సమేతంగా ఆయన సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశమైంది. అయితే తాను భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎంను కలిశానని, ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవని తెల్లం 'ఆంధ్రజ్యోతి'తో పేర్కొన్నారు.

కీలక కార్యక్రమాలకు గైర్హాజరు

ఈ నెల ఒకటో తేదీన మేడిగడ్డ బ్యారేజ్ పరిశీలనకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక ప్రజాప్రతినిధులు వెళ్లగా ఆ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెంకట్రావు వెళ్లలేదు. తాజాగా సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థాయి నియోజకవర్గ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించినా తెల్లం సమావేశానికి రాలేదని ఆ పార్టీ నాయకత్వం పేర్కొంటోంది. ఈ సమావేశానికి తెల్లం గైర్హాజరు కావడంతో.. సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు తీవ్రంగా చర్చించినట్లు సమాచారం. ఏది ఉన్నా చూసుకుంటామని పార్టీ నాయకత్వం భరోసా ఇచ్చినా వెంకట్రావు సమావేశానికి రాకపోవడంతో పార్టీకి ఆయన దూరమవుతున్నారనే సంకేతాలు కనిపిస్తున్నాయని ఆ పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలకు పార్లమెంట్ అభ్యర్థుల ఖరారుకు సంబంధించిన కీలక భేటీలో పాల్గొనకపోవడంతో వారు ఈ విషయంపై ఇప్పటికే ఒక అంచనాకు వచ్చినట్లుగా ఆ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

జేఎన్‌టీయూకు 30 ఎకరాలు

- మద్దులపల్లిలో భూమి కేటాయింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఖమ్మం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాకు మంజూరైన పాలేరు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు ఎట్టకేలకు స్థలం సమస్య తీరింది. ఖమ్మం రూరల్ మండలంలోని మద్దులపల్లిలో 30 ఎకరాలు కేటాయించారు. ఇప్పటికే మహబూబాబాద్ ఇంజనీరింగ్ కాలేజీకి జిల్లాస్థాయిలోనే అధికారులు స్థలం కేటాయించి అప్పగించగా పాలేరు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీకి ప్రతిపాదించిన 30ఎకరాల స్థలం సీసీఎల్ఏ వద్ద పెండింగ్‌లో ఉంది. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్వయంగా ఈ కళాశాల స్థలం పరిశీలించి ఇక్కడ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మిస్తే బాగుంటుందని భావించారు. దీంతో కలెక్టర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అయితే స్థలం కేటాయింపులో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతూ వచ్చింది. స్థలం కేటాయిస్తే కళాశాలకు కొత్తభవనాలు నిర్మాణం జరిగే పరిస్థితి ఉంది. ఈ సమస్యపై 'ఆంధ్రజ్యోతి'లో సోమవారం 'పాలేరు జేఎన్‌టీయూకు బాలారిష్టాలు.'. తాత్కాలిక వసతులతోనే నిర్వహణ 'పేరుతో కథనం ప్రచురించిన విషయం విదితమే. దీంతో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. ఖమ్మంరూరల్ తహసీల్దార్... జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్‌కు స్థలం అప్పగిస్తూ ఆదేశాలు ఇచ్చారు. దీంతో కళాశాలకు స్థలం సమస్య తొలిగింది. మంత్రి పొంగులేటి చొరవ తీసుకుని నిధులు కేటాయించి భవన నిర్మాణాలు చేపట్టేలా విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇంటర్ స్పాట్ షురూ

- ఖమ్మం, కొత్తగూడెంలో నిర్వహణ 4
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు



సీఎం పర్యటనపై కసరత్తు

- 11న భద్రాద్రి రామయ్యను దర్శించుకోనున్న రేవంత్‌రెడ్డి
- ఆలయ అభివృద్ధిపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అధికారులు
- నేడు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ప్రియాంక సమీక్ష

భద్రాచలం, మార్చి 4: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిసారి ఈనెల 11న భద్రాచలం పుణ్యక్షేత్రానికి విచ్చేయనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. సీఎం పర్యటనపై ఇప్పటికే భద్రాద్రి జిల్లా అధికార యంత్రాంగానికి సమాచారం అందడంతో వారు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి భద్రాద్రి రామయ్యను దర్శించుకునేందుకు వస్తుండటంతో దేవస్థానం అధికారులు రామాలయం, ఆలయ పరిసరాలను అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి ఉద్యోగులకు దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి నిర్దేశం చేశారు.

ఆలయంలోకి ప్రవేశించే వీఐపీ మార్గం, లిఫ్ట్, ప్రధాన ఆలయ ప్రాంగణాలను సుందరంగా తీర్చిదిద్దేలా ఆదేశాలిచ్చారు. ఇదిలాఉండగా సీఎం రాకను పురస్కరించుకొని చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిల్లా అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేసేందకు భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక మంగళవారం సమావేశాన్ని నిర్వహించనున్నారు.

అందుకేనా ముందుగా..?

శ్రీరామనవమి సందర్భంగా ఏప్రిల్ 17న భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణాన్ని నిర్వహించనున్నారు. ఈసారి శ్రీరామనవమికి సీఎం రేవంత్‌రెడ్డి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తారని భద్రాద్రివాసులు, భక్తులు భావిస్తున్నారు. అయితే కొద్దిరోజుల్లో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉండడంతో ప్రొటోకాల్ సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉండడంతో సీఎం ముందుగానే భద్రాచలం వస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే సాంకేతిక పరంగా ఏప్రిల్‌లో సీఎం రాకకు ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉండటంతో ముందుగానే ఆయన రామయ్య దర్శనానికి వచ్చి రామాలయ అభివృద్ధిపై ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతోంది.

2009లోనూ అప్పటి ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున నాటి దేవాదాయశాఖ కమిషనర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీరభద్రయ్య పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అలాగే 2014లో ఎన్నికల సమయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను అప్పటి గవర్నర్ నరసింహన్ దంపతులు సమర్పించారు. మరోసారి శ్రీరామనవమి సమయంలో లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులో ఉండే అవకాశం ఉండటంతో సాంకేతికంగా అవరోధాలు తలెత్తే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇలాంటి సమయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసి ఏ అధికారి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు సమర్పించేది తెలియజేస్తారు. ఇదిలా ఉండగా భద్రాద్రి సీతారాముల కల్యాణానికి ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించే సంప్రదాయం 17వ శతాబ్దంలో తానీషా కాలంనుంచి అమల్లో ఉండటంతో ఈ సంప్రదాయాన్ని కొనసాగించేందుకు ఎన్నికల కమిషన్ మినహాయింపు ఇవ్వాలని భక్తులు కోరుతున్నారు.

11వరకు పోలీస్ యాక్ట్

- పోలీస్ కమిషనర్ సునీల్‌దత్



ఖమ్మంక్రైం, మార్చి 4: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈనెల 11వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 30 పోలీసు యాక్టు యథావిధిగా అమల్లో ఉంటుందని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ తెలిపారు. పోలీసుయాక్టు అమల్లో ఉన్నందున అనుమతి లేకుండా ఎలాంటి సభలు, ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, డీజేలు నిర్వహించరాదన్నారు. ఈనేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు, పోలీసులకు సహరించాలని కోరారు. పోలీసుకమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సిటీ పోలీసుయాక్టు అమలు చేస్తున్నట్టు సీపీ తెలిపారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై సిటీ పోలీసుయాక్టు 2016 ఐపీసీ 188, యు/ఎస్76 ప్రకారం శిక్షకు బాధ్యత వహిస్తారన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

బీఆర్ఎస్ సెంటిమెంట్ మసకబారింది...

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ఖమ్మం సంక్షేమ విభాగం, మార్చి 4: బీఆర్ఎస్ పార్టీ తొలిసారి ఎన్నికల్లో సెంటిమెంట్‌తో, రెండోసారి డబ్బుల ప్రభావంతో గెలిచిందని మూడోసారి సెంటిమెంట్ మసకబారి ఓడిపోయిందని, అయితే బీఆర్ఎస్ స్థానంలోకి బీజేపీ వచ్చే ప్రయత్నాలు చేస్తోందని వాటిని అడ్డుకోవాల్సిన అవసరం ప్రతీఒక్కరిపై ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని పేర్కొన్నారు.

ఖమ్మం ఎంటీ గార్డెన్‌లో సోమవారం కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అధ్యక్షతన నిర్వహించిన ఖమ్మం పార్లమెంటరీ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడోసారి మోదీకి అవకాశమే లేదని కూనంనేని కొట్టి పారేశారు. ఇండియా కూటమి మరింతగా బలోపేతం కావాలంటే కమ్యూనిస్టుల అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణలో ఖమ్మం పార్లమెంట్‌తోపాటుగా నల్గొండ, భువనగిరి, వరంగల్, పెద్దపల్లి స్థానాలను సీపీఐ కోరుతోందని ఏదో ఒకస్థానంలో మాత్రం తప్పకుండా పోటీ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లోనే కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిందని గుర్తు చేశారు.

మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు, సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ స్థాయిలో పార్టీ బలోపేతంపై నాయకులకు మార్గదర్శకం చేశారు. ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా,కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్య, ఉమ్మడి జిల్లా నాయకులు దండి సురేశ్, మిర్యాల రంగయ్య, జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్కే జానీమియా, ఏపూరి లతాదేవి, మున్నా లక్ష్మీకుమారి, పుల్లారెడ్డి, సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దా'రుణ' భారం!

- 2014-15లో సుజాతనగర్ గ్రామీణ బ్యాంక్ నిర్లక్ష్యం
- రుణమాఫీ జాబితాను లీడ్‌బ్యాంక్‌కు పంపని అధికారులు
- మాఫీసొమ్ము కోల్పోయిన 450మంది రైతులు
- బకాయిలు తీర్చాలని తాజాగా కోర్టు నుంచి నోటీసులు
- ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతల వేడుకోలు

కొత్తగూడెం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా ఉంది ఆ రైతుల పరిస్థితి.. ప్రభుత్వం రుణమాఫీ చేసిన బ్యాంకర్ నిర్లక్ష్యం కారణంగా ఎంతోమంది రైతులు తమ వ్యవసాయ రుణాల మాఫీ ఫలాన్ని పొందలేకపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలిసారి జరిగిన ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం 2014-15లో తొలిసారి ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీని భద్రాద్రి జిల్లా సుజాతనగర్ మండలంలోని సుమారు 450 మంది రైతులు రుణమాఫీని పొందలేకపోయారు. ఆ రుణమాఫీ ప్రకటించిన తర్వాత జిల్లాలోని అన్ని బ్యాంకుల్లో రూ.లక్ష లోపు రుణాలు కలిగిన రైతుల జాబితాను లీడ్‌బ్యాంక్‌కు సమర్పించాలి. అలా పంపిన జాబితా ప్రకారమే లీడ్‌బ్యాంక్ నుంచి సదరు రుణమాఫీ మొత్తాన్ని తిరిగి ఆయా బ్యాంకుల్లోని రైతుల ఖాతాలో జమ చేస్తారు. ఈ మొత్తం వ్యవహారాన్ని ఆయా బ్యాంకుల అధికారులే చేయాల్సి ఉన్నా ములకలపల్లిలోని గ్రామీణ బ్యాంక్ అధికారులు రుణమాఫీ లబ్ధిదారుల జాబితాను లీడ్ బ్యాంక్‌కు పంపకపోవడంతో 2014-15లో సుమారు 450మంది రైతులు రుణమాఫీని పొందలేకపోయారు. అధికారుల మధ్య సమన్వయ లోపంతో బాధిత రైతులు నాటి నుంచి డిఫాల్టర్లుగా మారడంతో నాడు లక్షల్లో ఉన్న రుణం నేడు కోట్లలోకి చేరుకుంది. తాజా ఆయా రైతులకు రుణాలు చెల్లించాలని బ్యాంకు అధికారులు కోర్టు నోటీసులు పంపించడంతో సదరు రైతుల గుండెల్లో గునపం గుచ్చినట్లయింది.

మరోవైపు సదరు గ్రామీణ బ్యాంక్ అధికారులు సైతం బాధిత రైతుల ఇళ్లకు వెళ్లి రుణం చెల్లించకపోతే ఇళ్లను జప్తు చేస్తామని హెచ్చరిస్తున్నారు. అంతటితో ఆగకుండా బకాయిదారుల పొదుపు ఖాతాలను స్తంభింప చేస్తున్నారు. చివరికి డ్వాక్రా సంఘాలలో ఉన్న మహిళల ఖాతాలను సైతం ఫ్రీజ్ చేసి ఇబ్బందులకు గురి చేస్తుండడం బాధిత రైతుల కంట కన్నీరు తెప్పిస్తోంది. సదరు బ్యాంకు అధికారులు తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా తాము రుణమాఫీ పొందలేకపోయామని, ప్రస్తుతం ప్రకటించిన రుణమాఫీలో తమకు రుణమాఫీ చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.


సుజాతనగర్ మండల కేంద్రంలో సమావేశమైన బాధిత రైతులు

సూజతనగర్ మండలంలోని రెడ్డిపాలెం గ్రామానికి చెందిన 10 మంది ఓసీ రైతులకు గతంలో పహాణీ నకలుపై బ్యాంకుల్లో రుణాలు ఇచ్చేవారని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెచ్చిన ధరణి పోర్టల్‌లో తమ భూముల జాడే కనిపించకపోవడంతో బ్యాంకర్లు తమ రుణాలు చెల్లిస్తారా లేక ఇంటిని జప్తు చేయాలా అంటూ ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటు భూములకు పాస్‌బుక్‌లు రాక ఇటు తెచ్చిన బ్యాంకు అప్పు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు పడుతుండగా మూలిగేనక్కపై తాటిపండు పడ్డట్లు కోర్టు నోటీసులు తమను తీవ్రంగా కలిచి వేస్తున్నాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వమైనా తమకు రుణమాఫీ అందించకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని వారు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సదరు అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

ఎస్‌డీఎఫ్ పనుల నిలిపివేత

▸రూ.6.67 కోట్ల పనులకు టెండర్లు, అగ్రిమెంట్లు రద్దు ▸నిలిచిపోయిన అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని గ్రామస్థుల వేడుకోలు

కల్లూరు, మార్చి 4: రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత అసెంబ్లీ ఎన్నికల ముందుగా చేపట్టిన (స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్) ఎస్‌డీఎఫ్ పనులను పూర్తిగా రద్దు చేశారు. కల్లూరు మండలంలో పంచాయతీరాజ్ శాఖ తరుపున రూ.6.67 కోట్ల అంచనాతో ప్రజాయోగకరమైన పనులకు నిధులు మంజూరయ్యాయి. వాటికి గాను పంచాయతీరాజ్ శాఖ తరుపున సెప్టెంబరులో టెండర్ల, అగ్రిమెంట్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. ఆయా పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్లు గత ఏడాది అక్టోబరులో పనులు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఆయా గ్రామాల తరుపున సర్పంచులు ముందుకు వచ్చి అప్పటి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేత పనులకు శ్రీకారం చుట్టారు.



శిథిలావస్థకు చేరుకున్న ఐసీడీఎస్ భవనం

శిలాఫలకాలుగా మిగిలిన వైనం

ఇలా కల్లూరు గ్రామ పంచాయితీ పరిధిలో ప్రధానంగా ఐసీడీఎస్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోగా రూ.50 లక్షల అంచనాతో పంచాయతీరాజ్‌శాఖ ఈ భవనాన్ని ఆధునాతనంగా నిర్మించేందుకు సిద్ధం చేశారు. ఎమ్మెల్యే సండ్ర శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఇంకాను కల్లూరులో వెజ్, నాన్‌వెజ్ దుకాణాల సముదాయాలకు స్థానికంగా పాత బస్‌స్టాండ్‌లో అనువైన స్థలాన్ని కలెక్టర్ గౌతమ్ సమక్షంలో సేకరించారు. ఈ ప్రాంగణంలో రూ. కోటి అంచనాతో సదరు మార్కెట్ సముదాయాలన్ని నిర్మించేలా నిధులు కూడా మంజూరై పనులు ప్రారంభం కావాల్సి ఉండగా, వాటిని కూడా రద్దు చేశారు. పెద్దచెరువు కట్టపై సుందరీకరణ పనులు చేపట్టేలా రూ.2 కోట్ల అంచనాతో పనులు ప్రతిపాదించి టెండర్, అగ్రిమెంట్ పూర్తి చేశారు. ఎన్నెస్పీ కాల్వపై డంపింగ్‌యార్డు ప్రహరీ పనులకు టెండర్, అగ్రిమెంట్ కాగా నాటి నియోజకవర్గ ప్రతినిధి శంకుస్థాపన చేశారు. పాత బస్టాండు వద్ద డబుల్ గృహాల లబ్ధిదారులకు గాను కెనాల్ వద్ద వాకబుల్ వంతెన ఏర్పాటుకు రూ.30 లక్షల అంచనాతో పనులు చేపట్టేందుకు టెండర్, అగ్రిమెంట్ పూర్తి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రూ.10 లక్షల అంచనాతో సులభ కాంప్లెక్స్ పనులకు, స్థానికంగా రూ.90 లక్షల అంచనాతో డ్రైనేజీ నిర్మాణం పనులకు అగ్రిమెంట్, టెండర్ ప్రక్రియ పూర్తి అయింది. ఇంకాను శాంతినగర్‌లో రూ.10 లక్షల అంచనాతో నాలుగు సీసీ రహదారులు, గోపాలదేవబోయనపల్లిలో రూ.9.50 లక్షల అంచనాతో మరో నాలుగు సీసీ రహదారులు, పనులు ప్రతిపాదించారు. ఇంకాను మండల పరిధిలోని పలు గ్రామాల్లో కూడా ఎస్‌డీఎఫ్ ద్వారా చేపట్టాల్సిన పనులన్నీ కూడా రద్దయ్యాయి. ఇలా ప్రభుత్వం మారడంతో 2017 నుంచి 2024 అక్టోబరు వరకు మంజూరైన నిర్మాణ పనులకు ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయడంతో ఆయా పనులను పంచాయతీరాజ్ అధికారులు నిలిపి వేశారు. ప్రజలకు అవసరమైన పనులను పై నిధులతో తిరిగి అంచనాలు రూపొందించి కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దృష్టి సారించి వాటిని చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్‌ను వృథా చేయొద్దు: ఐటీడీఏ పీఓ



మీటర్లను పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, మార్చి 4: ఇష్టానుసారంగా విద్యుత్‌ను వాడి వృథా చేయొద్దని ఐటీడీఏ పీఓ ప్రతీక్‌జైన్ అన్నా రు. సోమవారం భద్రాచలంలోని ఆదర్శనగర్‌లో గృహజ్యోతి జీరో విద్యుత్ బిల్లులను తీసి వినియోగదారులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు సరిపడ మాత్రమే విద్యుత్ వినియోగించాలని పేర్కొన్నారు. ఇండ్లలోని మీట ర్లను పరిశీలించారు. మీటర్లు సక్రమంగా నడిచే విధంగా విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజు, డీడీ మణెమ్మ, ఏపీవో పవర్ మునీర్‌పాషా, విద్యుత్ శాఖ ఏడీఈ వేణు, ఏఈ రాజారావు, లైన్ ఇన్‌స్పెక్టర్ సర్వేశ్వరరావు, లైన్‌మన్ త్రినాథరెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ధరణిలో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు



రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న పోతినేని సుదర్శన్‌రావు

బోనకల్, మార్చి 4: ధరణిలో రైతుల పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు కోరారు. మండలంలోని తూటికుంట్ల గ్రామంలో సోమవారం ఆయన ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో రైతులతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 40 దరఖాస్తులు ధరణిలో రాగా ఎన్ని పరిష్కరించారని అధికారులను అడుగగా, 19 సమస్యలను పరిష్కరించామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, సర్పంచ్‌లు తుళ్లూరి రమేష్, పాపినేని రామనర్సయ్య, రైతులు పాపినేని అప్పారావు, రమేష్, వెంకటేశ్వరావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత సాహితి సదస్సుకు ప్రభాకరాచార్యులు



ప్రభాకరాచార్యులు

అశ్వారావుపేట రూరల్, మార్చి 4: ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో గల దంటు కళాక్షేత్రంలో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో ఈనెల 9,10వ తేదీల్లో నిర్వహించే అఖిల భారత తెలుగు సాహితి సదస్సుకు అశ్వారావుపేటకు చెందిన సాహితివేత్త, సినారె అవార్డు గ్రహీత డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులకు ఆహ్వానం అందింది. ఈమేరకు నిర్వాహకులు సాహితివేత్తకు సమాచారం అందించారు. ఈసదస్సులో ఈనెల 10వ తేదీన జరిగే 14వ వేదికపై కాళికాంబసప్తపది-ప్రకృతి తత్వం అనే అంశంపై ప్రసంగించి పత్ర సమర్పణ చేయనున్నారు.

ఇసుక లెక్కల సమాచారం ఇవ్వాలి

● రాయిపాడు, అనంతోగు, రాఘవపురం గ్రామస్థుల డిమాండ్



గ్రామసభలో పాల్గొన్న గ్రామస్థులు

ఆళ్లపల్లి, మార్చి 4: గ్రామాల్లో తోలిన పాత ఇసుక లెక్కలు తెలిస్తేనే తీర్మానానికి మద్దతు ఇస్తామని పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం రాయిపాడు, అనంతోగు, రాఘవాపురం గ్రామాల్లో ఇసుక తోలకాలపై అధికారులు సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వం మన ఇసుక వాహనం ద్వారా ఇక్కడి నుంచి ఇసుకను తీసుకెళ్లాలి అంటే 2020 నాటి ఇసుక తోలకాల్లో గ్రామానికి వచ్చిన ఆదాయం, చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని, పాత ఇసుక లెక్కలు తేల్చే వరకు ఇసుక తీసుకెళ్లేందుకు తీర్మానాలను అంగీకరించమని రాఘవాపురం గ్రామస్థులు తెల్చిచెప్పారు. రాఘవపురంలో జరిగిన అక్రమ ఇసుక రవాణా వెనుక ఉన్న ఓ మంత్రి అనుచరులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇసుకను తీస్తే పంట పొలాలు దెబ్బతింటాయని అనంతోగు, రాయిపోడు గ్రామస్థులు తీర్మానాలను వ్యతిరేకించారు. గ్రామస్థులు తీర్మానాలు ఇవ్వకపోవడంతో ఉన్నతాధికారులు ఏమీ చెప్పాలో స్థానిక అధికారులు సతమతమవుతున్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఓసీ-2 కార్మికులకు వసతులు కల్పించాలి

మణుగూరుటౌన్, మార్చి 4: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని పీకేఓసీ-2 కొత్త సైట్ కార్యాలయంలో కార్మికులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ రాంగోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం గని ఆవరణలో నిర్వహించిన పిట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. విధులకు హాజరయేందుకు వచ్చే కార్మికుల ద్విచక్ర వాహనాలకు సరియైన రహదారి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మేకల ఈశ్వర్‌రావు, కొడిరెక్కల శ్రీనివాసరావు, రవికుమార్, రమణ, జానకి ప్రసాద్, రాజేందర్ పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకంతో పేద ప్రజల్లో ఆనందం

● ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి, మార్చి 4: గృహలక్ష్మి పథకంతో పేద ప్రజల కళ్లల్లో ఆనందం వెలుగొలుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవరాం తాళ్లగూడెంలో గృహలక్ష్మి పథకం జీరో బిల్లును అందజేశారు. అంతకు ముందు ఊట్కూర్ గ్రామంలో రూ.20లక్షల మిషన్ భగిరథ మంచినీటి లైన్‌ను ప్రారంభించి, సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు, పండితపురంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చద్రయ్య దశదిన కర్మలో పాల్గొన్నారు. మద్దులపల్లి, జాస్తిపల్లి గ్రామల్లో సీసీ రోడ్ల శంకుస్థాపన చేశారు. మండల వ్యాప్తంగా రూ.51లక్షల సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, జగన్నాథరెడ్డి, హేమామాలిని, గబ్రూ, సునీతలక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ సుధాకర్, ఏఈలు వాసు, సతీష్, చిరంజీవి నాయకులు నర్సింహరెడ్డి, ఏపూరి మహేందర్, లతాదేవి, డీఎస్, గోపిరెడ్డి, సరిరాం, యలమద్ది రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి లైన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

● కలెక్టర్ గౌతమ్

ఖమ్మం ఖానాపురంహవేలి మార్చి 4: ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. సోమవారం నగరంలోని రాజేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష జరగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఎండలు దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరిని తనిఖీ అనంతరమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. ప్రథమ సంవత్సరం గణితం పరీక్ష పేపర్-1కు జనరల్ విద్యార్థులు 17,322 మందికి గాను 16,640 మంది పరీక్షకు హాజరయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు తెలిపారు. ఒకేషనల్ విద్యార్థులు 2,632 మందికి గాను 2361 మంది పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ గౌతమ్

కొత్తగూడెం వాసికి బంగారు పతకం



సమీయుద్దీన్‌ను అభినందిస్తున్న ఎస్పీ

లక్ష్మీదేవిపల్లి, మార్చి4: భద్రాచలంలో ఈ నెల 3న జరిగిన ఆరు జిల్లాల బెంచ్‌ప్రెస్ చాంపియన్ షిప్ పోటీల్లో కొత్తగూడెం పవర్‌హౌస్ జిమ్ నిర్వాహకుడు సమీయుద్దీన్ బంగారు పతకాన్ని సాధించాడు. 100 కేజీల బెంచ్ ప్రెస్‌లో ఈ ఘనత సాధించి ప్రథమ విజేతగా నిలిచాడు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా విజేతైన సమీయుద్దీన్ సోమవారం ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ప్రశంసించారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి

ఖమ్మం లీగల్, మార్చి4: జాతీయ లోక్‌అదాలత్‌ను మార్చి 16న నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి మహమ్మద్ అబ్దుల్ జావీద్‌పాషా తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ రెండో శనివారం నిర్వహించాల్సి ఉండగా వరుసగా వస్తున్న సెలవుల కారణంగా రాష్ట్ర న్యాయసేవాధికారసంస్థ మార్చి 16కు వాయిదా వేసినట్లు తెలిపారు. లోక్‌అదాలత్ బెంచిలను జిల్లా ప్రధాన న్యాయాధికారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలా ఏర్పాటు చేసిన బెంచీలు ఈ నెల 1వ తేదీ నుంచి ప్రీ లోక్‌అదాలత్ పరిష్కార ప్రక్రియను ప్రారంభించాయని అన్నారు. మోటారు వాహన ప్రమాద కేసులను మూడో అదనపు జిల్లా న్యాయాధికారి రాంప్రసాదరావు అధ్యక్షతన గల బెంచ్ పరిష్కరిస్తుందన్నారు. అదేవిధంగా సివిల్, క్రిమినల్ కేసులు ఆయా కోర్టులలో లోక్ అదాలత్ బెంచులు నిర్వహిస్తాయన్నారు. మోటారు వాహన ప్రమాద నష్టపరిహార కేసులు, క్రిమినల్ కేసులు, ఇతర కేసులను రోజువారిగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

మణుగూరు, మార్చి 4: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న కోల్ సాంపిల్స్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు వై రాంగోపాల్, లక్ష్మీనారాయణలు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఏరియాలోని కోల్ సాంపిల్స్ కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు దుర్గ్యాల సుధాకర్, రాయల భిక్షం, రామ్‌నర్సయ్య, నాగరాజు, సురేందర్, సీతారాములు, ఎస్‌కే సర్వర్, రాయలింగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ భద్రత వారోత్సవాలు

మణుగూరుటౌన్, మార్చి4: మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో 53వ జాతీయ భద్రతా వారోత్సవాలను సోమవారం నిర్వహించారు. సీఈ బిచ్చన్న భద్రత పతాకాన్ని ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి అధికారులు, ఉద్యోగులు, ఇంజనీర్లు భద్రతా ప్రమాణాలను పాటించాలని కోరారు. కా ర్యక్రమంలో అధికారులు, ఇంజనీర్లు, తదితరులున్నారు.

పామాయిల్ ట్యాంకర్ బోల్తా

తల్లాడ, మార్చి 4: తల్లాడ మండలం అంబేద్కర్‌నగర్ వద్ద ఆదివారం అర్థరాత్రి పామాయిల్ ట్యాంకర్ అదుపు తప్పి బోల్తాపడింది. దీంతో తల్లాడ-వరంగల్ జాతీయ రహదారిలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాకినాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న పామాయిల్ ట్యాంకర్ పక్కనే వచ్చిన బస్సు అతివేగంగా క్రాస్ అదుపుతప్పి పామాయిల్ ట్యాంకర్ బోల్తా పడింది. జాతీయ రహదారిపై పామాయిల్ ట్యాంకర్ బోల్తా పడటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

గుండెపోటుతో మహిళ మృతి

సుజాతనగర్, మార్చి4: గుండెపోటుతో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వేపలగడ్డలో జరిగింది. వేపలగడ్డ గ్రామానికి చెందిన రాయ లక్ష్మీ సోమవారం గుండెపోటుతో మృతి చెందింది. కాగా నెల రోజుల క్రితం ఆమె భర్త లక్ష్మారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడు. కాగా లక్ష్మి దహన సంస్కారాలను ఆమె చిన్న కుమార్తె శ్వేత నిర్వహించింది.

యువకుడికి గాయాలు

జూలూరుపాడు, మార్చి 4: మండలంలోని మాచినేనిపేటతండా గ్రామం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. జూలూరుపాడు మండల పరిధిలోని బేతాళపాడు పంచాయతీ టాక్యాతండాకు చెందిన భూక్యా బాలు ద్విచక్రవాహనంపై కొత్తగూడెం నుంచి టాక్యాతండా ఇంటికి వస్తుండగా, మాచినేనిపేటతండా వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి కిందపడిపోయింది. ఈ సంఘటనలో యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. అదే సమయంలో అటు వైపు వెళ్తున్న జూలూరుపాడు ఎస్ఐ జీవన్‌రాజు స్పందించి వెంటనే 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

దమ్మపేటలో రూ.40వేల చోరీ

దమ్మపేట, మార్చి4: సినిపక్కిలో పట్టపగలు రిటైర్డ్ ఉద్యోగిని ఏమరిచి రూ. 40వేలు దోచుకుపోయిన ఘటన దమ్మపేటలో సోమవారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగి అంజయ్య దమ్మపేట ఎస్‌బీఐ బ్యాంకుకు వెళ్లి 12 గంటల సమయంలో రూ.40వేల రూపాయలు డ్రా చేసి, బ్యాగులో పెట్టుకొని సైకిల్ పై ఇంటికి బయదేరాడు. తన ఇంటి సమీపంలోని వీరబ్రమ్మేంద్రస్వామి ఆలయ సమీపంలోకి రాగానే గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్రవాహనంపై వచ్చి కాలుకు దెబ్బ తగిలింది దిగేందుకు సహకరించాలని అంజయ్యను కోరాడు. సహాయం చేద్దామని డబ్బులు బ్యాగు సైకిలుకు తగిలించి వచ్చి సహాయం చేయబోయాడు. ఈక్రమంలో మరొక వ్యక్తి వెనుక నుంచి వచ్చి నగదు ఉన్న బ్యాగు తీసుకొని ఉడాయించాడు. ఈ విషయమై బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అదే విధంగా మరో రిటైర్ట్‌ఉద్యోగి అద్దంకి లక్ష్మీనారాయణ మొబైల్ కుడా దొంగిలించికు పోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. దమ్మపేటలో మరో ఘటన కూడా ఇలానే జరిగినట్లు సమాచారం. ఈవిషయంపై ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డిని వివరణ కోరగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు.

అనుమానితుడి ఆచూకీ తెలపాలి

వైరా, మార్చి 4: కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావుపై హత్యాయత్నం చేసిన అనుమానిత వ్యక్తి ఆచూకీ తెలపాలని వైరా ఏసీపీ ఎంఏ.రెహ్మాన్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సూరంపల్లి రామారావుపై హత్యాయత్నం చేసిన గుర్తు తెలియని వ్యక్తి పెనుగులాటలో టీషర్ట్ వదిలినట్లు, అతని ఆచూకీ తెలిస్తే 87126 59147, 87126 59150 నెంబర్లకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

‘మాస్‌లైన్’ ఆవిర్భావం శుభ పరిణామం

▸నిరంకుశ పాలకులను అడ్డుకునేందుకే విప్లవ పార్టీల ఐక్యత ▸ఫాసిజాన్ని అడ్డుకోవటంలో ముందుండాలి

ఖమ్మం సంక్షేమ విభాగం, మార్చి 4: ప్రపంచ వ్యాప్తంగా ఫాసిజం పోకడలు పెరిగాయని, భారతదేశంలో మతోన్మాద, నిరంకుశ రాజ్యాలను అడ్డుకునేందుకు మూడు విప్లవ సంస్థలు ఐక్యంగా ముందుకొచ్చి సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జాతీయ పార్టీగా ఆవిర్భావించటం ప్రజాస్వామ్యంలో మంచి పరిణామమని వక్తలు కొనియాడారు.

మాస్‌లైన్ జాతీయ ప్రతినిధుల సభలు సోమవారం తొలిరోజు ఖమ్మం నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కామ్రేడ్ డీవీ కృష్ణ, భాస్కర్ నంది ప్రాంగణంలో ప్రారంభమైనాయి. సభలు ప్రారంబానికి ముందు అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల చిత్రపటాలను ఏర్పాటు చేసి మాస్‌లైన్ జెండాను సుభాష్ దేవ్ ఆవిష్కరించారు. పోటు రంగారావు అమరవీరులకు సంతాప తీర్మానం ప్రవేశ పెట్టగా సభకు హాజరైన ప్రతినిదులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఆహ్వాన సంఘం కమిటీ ఛైర్మన్ వడ్డేల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితిలో మాస్‌లైన్ పార్టీ ఆవిర్భావానికి ఏర్పాడిన పరిస్థితులను వివరించారు. జర్మని ఎంఎల్ పీడీ పార్టీ ప్రతినిదులు సుష సభలో తమ సందేశాలను ఇచ్చారు. ప్రపంచంలో సంప్రదాయ సామ్రాజ్యవాద దేశాలు ఉన్నాయని, వాటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న భారతదేశ రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా మాస్‌లైన్ పార్టీ ఆవిర్భావం జరగటం అభినందనీయమన్నారు. అంతర్జాతీయ ఉద్యమానికి చాలా ఉపయుక్తం అవుతుందన్నారు.

నేపాల్ ప్రతినిది మసాల్ పార్టీ కేంద్ర కమిటీ నాయకులు రాగూర్ కనాల్ మాట్లాడుతూ మూడు విప్లవ సంస్థలు ఒకే పార్టీగా మార్పు చెందటం అంతర్జాతీయ ముఖచిత్రంలో చరిత్రగా సమైక్య స్ఫూర్తిని నింపుతుందన్నారు. భారతదేశంలో బహుళ మత విధానాన్ని మార్పులు చేసి ఏకమతం విధానంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాదంగా వ్యవహరిస్తుందన్నారు. శ్రీలంక నుంచి శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ నాయకులు మురుగేషన్ పర్‌స్రామన్, సీపీఐ(ఎంఎల్) రెడ్‌ఫ్లాగ్ నాయకులు సందేశం పంపారు. సందేశాన్ని రాష్ట్ర నాయకులు సభలో వినిపించారు.



సభలో మాట్లాడుతున్న జర్మనీ ఎంఎల్‌పీడీ ప్రతినిధి సుష

మాస్‌లైన్ జాతీయ ప్రతినిదుల మహసభలకు హాజరైన 11రాష్ట్రాల ప్రతినిదులకు అనుకూలంగా తెలుగు, ఇంగ్లీష్, హిందీ బాషాల్లో మాస్‌లైన్ నిబంధనావళి, ముసాయిదా, నిర్మాణంలను ముద్రించి పంపిణీ చేశారు. తొలి రోజు ప్రతినిదుల సభకు ముందు అమరవీరులకు ఆర్గనైజింగ్ నాయకులు ప్రదీప్ ఎసింగ్ రాగూర్, పోటు రంగారావు, సుభాష్‌దేవ్, సంజయ్ సింగ్, దేవత్‌శర్మ, కే రమా, కేజీ రామచందర్, రిషీ నివాళులు అర్పించారు.

అనంతరం 11 రాష్ట్రాలకు చెందిన ప్రతినిదులు మాస్‌లైన్ పార్టీ నిర్మాణం, భవిష్యత్ కర్తవ్యాలు, పార్టీ నియామవళిపై చర్చించారు. సాయంత్రం సెషన్‌లో భారత రాజకీయ, ఆర్థిక, పరిస్థితులు, పార్టీ విధానంపై చర్చలు జరిపి పలు అమోదాలను తెలిపారు. ఈసభలకు హాజరైన జర్మనీ ప్రతినిదులు ‘ప్రపంచ కార్మికులారా ఐక్యం కండి అంటూ’ మహసభలో జర్మనీ బాషతో విప్లవ గీతం ఆలపించారు .

ఉద్యాన పంటల అభివృద్ధి కోసం పరిశీలన



గంగారంలో కొబ్బరితోటలను పరిశీలిస్తున్న డైరెక్టర్ అనిల్‌కుమార్

దమ్మపేట/అశ్వారావుపేట మార్చి 4: దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో ఉద్యాన పంటలను వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రాష్ట్ర ఉద్యాన వర్సిటీ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ అడపా అనిల్‌కుమార్ సోమవారం పరిశీలించారు. అశ్వారావుపేట మండలంలోని గంగారం అల్లిపల్లి, లింగాలపల్లి, దమ్మపేట పరిసర ప్రాంతాల్లోని పామాయిల్, కొబ్బరి, కోకో, వక్క, మామిడి తోటలను శాస్త్రవేత్తలు డా. విజయ్‌కృష్ణ, డా. కె.భాస్కర్ హెచ్ఆర్ఎస్ (మహబూబాబాద్), సిరికొండ లక్ష్మణ్ లతో కలిసి పరిశీలించారు. అంతరపంటలు, అశ్వారావుపేట కేంద్రంగా పరిశోధన, యంత్రపరికరాల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యాన పంటల ద్వారా అధిక ఆదాయం పొందేలా ప్రణాళిక తయారు చేసి అమలు చేస్తామన్నారు. హెచ్ ఆర్ఎస్‌కు కొబ్బరి, మామిడి, జీడి, సపోటా వంట పంటల వేలం వల్ల 5.19లక్షల రూ.లు అదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామాయిల్‌సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రాంచంద్రప్రసాదు, బండి భాస్కర్, తుమ్మల శేషుబాబు, ఎర్రా వసంత రావు, కేవి సత్యనారాయణ, జవీన్‌రావు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

చర్లలో వెలిసిన మావోయిస్టు బ్యానర్లు, కరపత్రాలు

చర్ల, మార్చి 4: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లక్ష్మీకాలనీ, ఉప్పరిగూడెం ప్రధాన రహదారులపై సోమవారం ఉదయం మావోయిస్టు పార్టీ అనుబంద సంఘాలపేరుతో బ్యానర్లు, కరపత్రాలు వెలిశాయి. ఆదివాసీ విప్లవ మహిళా సంఘం పేరుతో ఉన్న ఆ బ్యానర్లు, కరపత్రాల్లో మార్చి 8వ తేదీన 114వ అంతర్జాతీయ శ్రామిక పోరాట దినం జరుపుకోవాలని, మణిపూర్‌లో మహిళలపై జరిగిన దాడులకు రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాడాలని, పెట్టుబడి దారీ విధానాలను పితృస్వామిక భావజాలాన్ని పెంచి పోషిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాల పిలుపునిచ్చారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించాలని బ్యానర్లు, కరపత్రాల్లో పేర్కొన్నారు.

మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాటదినాన్ని జరుపుకోవాలని మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరుతో లేఖను విడుదల చేశారు.

హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

కొత్తగూడెం లీగల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాల ప్రకారం.. 2017 నవంబరు 19న భద్రాచలం పట్టణ పరిధిలోని శ్రీకృష్ణ దేవాలయ స్వరాబు రామకృష్ణ సత్రంలో జరిగిన మహిళ హత్య కేసులో నిందితులుగా ఉన్న బోడ నాగేశ్వరరావు అలియాస్ నగేష్, బాణోత్ నరేష్‌పై నేరం రుజువుకావడంతో వారిద్దరికి జీవిత ఖైదు, చెరి రూ.3వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు.

ఇంటర్ స్పాట్ షురూ

● ఖమ్మం, కొత్తగూడెంలో నిర్వహణ

ఖమ్మం ఖానాపురంహవేలి మార్చి 4: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల స్పాట్ వ్యాల్యూయేషన్ సోమవారం ఖమ్మం నగరంలోని నయబజార్ ప్రభుత్వ కళాశాల జూనియర్ కళాశాలలో ప్రాంభమైంది. .మెదటి రోజు సంస్కృతం పేపర్ల వ్యాల్యూషన్‌కు మెత్తం 38 మంది అధ్యాపకులను కేటాయించగా సోమవారం రోజు 26 గురు అధ్యాపకులే రిపోర్ట్ చేసినట్లు ఏఎస్ఓ జనరల్ కుతుంబాక శ్రీనివాసరావు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్పాట్ వ్యాల్యూషన్ నిర్వహించారు. వాస్తవానికి ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం కావాల్సిన వ్యాల్యూషన్ మెదటి రోజు ఆలస్యంగా ప్రారంభమైంది. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులకు రిలీవింగ్ ఆర్డర్స్ సకాలంలో అందిక పోవటంతో అధ్యాపకులు హజరుకాలేదని తెలిసింది. మంగళవారం నుంచి పూర్తి స్థాయిలో అధ్యాపకులచే వ్యాల్యూషన్ జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియట్ అదికారి కె రవిబాబు తెలిపారు. మెత్తం 18050 గాను మెదటి రోజు 390 పేపర్లు వ్యాల్యూషన్ పూర్తైనట్లు ఏఎస్ఓ శ్రీనివాసరావు తెలిపారు.

చుంచుపల్లి: ఇంటర్మీడియట్ పరీక్షల స్పాట్ వ్యాల్యూషన్ కొత్తగూడెంలోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాలలో సోమవారం ప్రారంభమైంది. ఖమ్మం ప్రాంతం నుంచి సంస్కృతం సబ్జెక్టుకు సంబంధించిన సుమారు 5 వేలకు పైగా జవాబుపత్రాలు ఈ కేంద్రానికి వచ్చాయి. స్పాట్ వ్యాల్యూషన్‌ను ఐదుగురు ఎస్కార్ట్ బృందంతో పర్యవేక్షించినట్లు భద్రాద్రి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని సులోచనరాణి తెలిపారు.

బెల్ట్ షాపుపై దాడి

కరకగూడెం, మార్చి4: మండలంలోని భట్టుపల్లి పంచాయతీలోని కస్తూర్బాగాంధీ పాఠశాల సమీపంలో బెల్టు షాపులు ఎక్కువగా ఉండడంతో ఆకతాయిలకు అడ్డాగా మారింది. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ నాగప్రసాద్ ఆదివారం రాత్రి మాములు రైతు మాదిరిగా ఓ బెల్టు షాపు వద్దకు వెళ్లి మద్యం కొనుగోలు చేసి, మద్యం సేవిస్తున్న వారి వద్ద ఉన్న మద్యం సీసాలను తనిఖీ చేశారు. తక్షణమే బెల్టు షాపులో మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని బెల్టు షాపు దారుడిని హెచ్చరించారు. కాగా బెల్టుషాపు దారుడు వెంటనే అక్కడ మద్యం నిలిపివేయడంతో తహసీల్దార్‌ను పలువురు అభినందించారు.


ఖమ్మంలో కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్‌ప్రారంభం



కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న రామానుజ జీయర్ స్వామి

ఖమ్మం సాంస్కృతికం మార్చి 4: ప్రముఖ వస్త్ర వ్యాపారసంస్థ కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ఖమ్మం బైపాస్ రోడ్‌లో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఆధ్యాత్మిక ధర్మప్రచారకర్త త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి, కాంగ్రెస్ నేత తుమ్మల యుగంధర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ దుకాణంతోపాటు కమాన్ బజార్‌లో ఉన్న కళామందిర్ వస్త్ర దుకాణాన్ని కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ఫార్మాట్‌లోకి మార్చారు. ఈ సందర్భంగా సాయిసిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ చలవాడి మాట్లాడుతూ తెలంగాణలో 59వ షాప్‌ను ఖమ్మంలో ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణలో తమ సంస్థకు అపూర్వ ఆదరణ లభిస్తుండటంతో కొత్తగా ఖమ్మంలో ప్రారంభించామన్నారు. తమ వద్ద బనారసి, పటోలా, కోట, పైదాని, ఆర్గాంజ, కుప్పడం, కాంచీపురం, పట్టుచీరలు, ప్రీమియం ఎత్నిక్ చీరెలు, వివాహ ఆకేషన్, హాండ్లూంలను అందిస్తున్నామన్నారు.

మూడు ప్రభుత్వ కొలువులు సాధించిన సౌజన్య



సౌజన్య

జూలూరుపాడు, మార్చి4: జూలూరుపాడు గ్రామానికి చెందిన యువతి గోసుల సౌజన్య. అంబేద్కర్ విద్యాలయంలో పీజీ చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఈడీని పూర్తి చేశారు. హైదారాబాద్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తూ భర్త మద్దెబోయిన శ్రీనివాస్‌రావు అందించిన ప్రోత్సహంతో పోటీ పరీక్షలకు సన్నద్ధమైంది. ఇటీవల విడుదలైన గురుకుల జూనియర్ లెక్చరర్ పోస్ట్‌లో 12వ ర్యాంకు, పీజీటీలో 11వ, టీజీటీలో 7వ ర్యాంకులను సాధించింది. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులను సాధించింది. సోమవారం జూనియర్ లెక్చరర్‌కు సంబంధించిన నియామకపత్రాన్ని ఆమె అందుకున్నారు. ఒకే సారి మూడు ఉద్యోగాలను సౌజన్య సాధించడంతో గ్రామస్థులు అభినందిస్తున్నారు.

ఏలూరిని సన్మానించిన జేఏసీ సంఘం

ఖమ్మం కలెక్టరేట్, మార్చి 4: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఏలూరి శ్రీనివాసరావును జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా ఔట్‌సోర్సింగ్ జేఏసీ సంఘం సభ్యులు కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఆయనకి పలు సమస్యలను దృష్టికి తీసుకెళ్లారు. హెచ్ ఆర్ పాలసీ ప్రభుత్వం ద్వారా ఇప్పించాలన్నారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఔట్‌సోర్సింగ్ జిల్లా అధ్యక్షుడు బుర్రి వినోద్‌కుమార్, కార్యదర్శి .ప్రవీణ్, .హల్లిపాషా, నాగుల్‌మీరా, చందు, ఎం.డి.జహీర్, రమణ, నవీన్, హరీష్, చంద్రశేఖర్, శేషు, సతీష్ పాల్గొన్నారు.

అర్చక, ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్

» అర్చక వెల్ఫేర్ బోర్డు తీర్మానం

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): అర్చక, ఉద్యోగులకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించేందుకు అర్చక వెల్ఫేర్ బోర్డు తీర్మానం చేసింది. బోర్డు ఛైర్మన్ నవీన్ మిట్టల్, దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్, విశ్రాంత హైకోర్టు జడ్జి వామన్‌రావు ఇతర అధికారులు సచివాలయంలో సోమవారం సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. అర్చక, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలు ఈ సమావేశంలో కొలిక్కి వచ్చాయి. ప్రధానంగా, దేవాదాయశాఖ పరిధిలో విధులు నిర్వహిస్తూ గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్దులో వేతనాలు పొందుతున్న అర్చక, ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని తీర్మానం చేశారు. అయితే, ఒకేసారి అందరికి కాకుండా దశల వారిగా అమలు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. మొదటి విడతలో రూ.50 వేలలోపు వేతనం ఉన్నవారికి, అనంతరం పలు దఫాల్లో మిగతా వారికి హెల్త్ ఇన్సురెన్స్ కల్పించనున్నారు. ఇందుకోసం అన్ని జిల్లాల నుంచి అర్చక, ఉద్యోగుల సమాచార సేకరణ ప్రక్రియ తక్షణం ప్రారంభించాలని దేవాదాయశాఖ అధికారుల్ని కోరారు.

బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు: కిషన్ రెడ్డి

ఆదిలాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి అసలు భవిష్యత్తే లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ అంటేనే ఆదివాసీల గడ్డాగా పేరుందని, ఈ ప్రాంతంలో కొమురంభీం, రాంజీ గోండు స్ఫూర్తిగా ఎన్నో పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. దేశ ప్రజల ఆశీస్సులతో మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాని కావడం ఖాయమన్నారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు కూడా భవిష్యత్ లేదని ఆయన అన్నారు.

గతేడాది యాసంగి సీఎంఆర్ గడువు పెంపు

» మే 15 తేదీ వరకు అవకాశం కల్పించిన కేంద్రం

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): గతేడాది(2022- 23) యాసంగి సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ గడువును రానున్న మే నెల 15 తేదీ వరకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సీఎంఆర్ గడువు పెంచాలని గత ఫిబ్రవరి నెల 23 తేదీన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖను పరిగణనలోకి తీసుకొని ఈ ఉత్తర్వులు ఇచ్చింది. బియ్యం రీసైక్లింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని, మిల్లుల వారీగా లిఖితపూర్వకంగా షెడ్యూలు తీసుకొని, ఎఫ్‌సీఐకి డెలివరీ చేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఎఫ్‌సీఐ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, డెలివరీ సమయంలో బియ్యాన్ని పరీక్షించి తీసుకోవాలని కూడా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్.. వివిధ జిల్లాల మేనేజర్లు, డీఎస్‌వోలకు సోమవారం సర్క్యులర్ జారీచేశారు. యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యంలో ఇటీవల టెండర్లు పిలిచిన 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మినహాయించి.. మిల్లింగ్ ప్రక్రియ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

5-6 నెలల తర్వాత..
ఈ సర్కారుండదు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేతలతో ఆయన సమావేశమయ్యారు. పార్టీ నేతలతో పలు అంశాలపై చర్చించారు. సిటింగ్ ఎంపీలు నామా నాగేశ్వరరావుకు ఖమ్మం, మహబూబాబాద్‌లో మాలోతు కవితకు మరోసారి పోటీకి అవకాశం ఇవ్వాలని ఈ భేటీలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అదేవిధంగా ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల ఇన్‌చార్జులుగా పల్లా రాజేశ్వర్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డిని నిర్ణయించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కొద్దిరోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, వారిపై ఉండే వ్యతిరేకతను బీఆర్ఎస్‌కు అనుకూలంగా మార్చుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేద్దామని పార్టీ శ్రేణులతో అన్నారు. బీఆర్ఎస్‌ను వీడుతున్న వారివల్ల పార్టీకి ఎటువంటి నష్టం ఉండబోదని.. అలాంటి పరిణామాలను చూసి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. 12న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించిన అనంతరం.. ఖమ్మంలోనూ బహిరంగ సభ చేపడతామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ ఓడిపోయినా.. అధైర్యపడాల్సిన పనిలేదని, నాయకులు ధైర్యంతో ముందడుగు వేయాలని సలహా ఇచ్చారు. పార్టీని పటిష్ఠం చేసుకోవడంలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికీ ముగ్గురితో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. "బీఆర్ఎస్ పాలనలో సాగునీరు, తాగునీరు, విద్యుత్‌ను సమృద్ధిగా అందించడంతోపాటు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుతో ప్రజలకు చేయాల్సింది చేశాం. అయినప్పటికీ.. వారు మనకు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు. మన విలువ ప్రజలకు తొందరలోనే తెలుస్తుంది" అన్నారు. రాష్ట్రంలో రైతు బంధు, దళితబంధు వంటి పథకాలు ఎన్నికల కోసం తేలేదని, ఒక విజన్‌తో తెచ్చానని కేసీఆర్ చెప్పారు.


తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో మాట్లాడుతున్న కేసీఆర్

నలుగురు అభ్యర్థుల పేర్లు ఖరారు

రెండు రోజుల సమీక్షల అనంతరం కేసీఆర్ తమ పార్టీ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే నలుగురు అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. కరీంనగర్ నుంచి బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ నుంచి మాలోతు కవిత పోటీ చేస్తారని ఆయన వెల్లడించారు.

ఎన్టీఆర్‌లాంటి నేతకే తప్పలేదు..

"రాజకీయాల్లో గెలుపోటములు సహజమే. ఎన్టీఆర్ లాంటి నేతకే ఒడుదొడుకులు తప్పలేదు.. ఆయన ముందు మనమెంత?" అని కేసీఆర్ ఈ భేటీలో వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఉమ్మడి రాష్ట్రంలో పాతాళానికి పడిపోయి కూడా మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందని పేర్కొన్నారు. "అప్పట్లో టీడీపీ మన పార్టీ కంటే దారుణంగా ఓటమి చవిచూసింది. అయినప్పటికీ.. తప్పులను సరిదిద్దుకొని తిరిగి చేజిక్కించుకుంది" అని పార్టీ శ్రేణులకు గుర్తుచేశారు. "అసెంబ్లీ ఎన్నికల్లో మనం ఓడిపోవడం కూడా మంచిదే.. గుర్రం ఏదో.. గాడిదేదో తెలుసుకునే అవకాశం రాష్ట్ర ప్రజలకు వచ్చింద"ని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కాగా.. ఈ సమీక్షా సమావేశానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరు కాలేదు. వెంకటరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం లాంచనమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజలకు చెప్పండి: హరీశ్

అధికారంలోకి వచ్చి 3 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని.. అసంపూర్తిగా అమలుచేసిన రెండు, మూడు హామీల చూపించి అన్నీ చేసినట్లు ప్రచారం చేసుకుంటోందని.. రాష్ట్రంలో ఆ పార్టీ అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి చెప్పాలని పార్టీ నేతలతో మాజీ మంత్రి టి.హరీశ్ రావు పేర్కొన్నారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల నేతలతో కేసీఆర్ సమీక్ష అనంతరం తెలంగాణ భవన్‌లో ఆ రెండు నియోజకవర్గాల అభ్యర్థులు, ముఖ్యనేతలతో హరీశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలపై ఎక్కడికక్కడ నిలదీయాలని, ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలని సూచించారు. గల్లీలో కాంగ్రెస్ ఉన్నా, తెలంగాణ సమస్యలు ఢిల్లీ వేదికగా ప్రశ్నించేందుకు, పరిష్కరించేందుకు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు గెలవాలన్నారు. కాగా.. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి రాహుల్ గాంధీనే కాక ఎవరు పోటీ చేసినా ఎదుర్కొంటామని.. ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉంటారన్నారు.


సిరిసిల్ల జిల్లా నారాయణపూర్‌లో జరిగే రేణుకామాత జమదగ్ని కల్యాణానికి రావాల్సిందిగా కేటీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న గౌడ సంఘం నేతలు

ఎల్ఆర్ఎస్‌పై బీఆర్ఎస్ పోరుబాట

» 6న నియోజకవర్గాల కేంద్రాల్లో ధర్నాలు

» 7న కలెక్టర్లు, ఆర్డీవోలకు వినతిపత్రాలు: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం)పై తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పోరు బాటకు సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సి.లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎటువంటి ఫీజు వసూలు చేయకుండా ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అనుమతులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకుగాను తమపార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో, హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ కార్యాలయాలవద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ బాధితులను కలుపుకొని ఈ ధర్నాలు విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా 33 జిల్లాల పరిధిలో ఈనెల 7న జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలను కలిసి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించాలని చెబితే రక్తమాంసాలు పీలుస్తున్నామని నాడు విమర్శించారన్నారు. గతంలో తాము ఎల్ఆర్ఎస్ తెస్తే కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోర్టుకు వెళ్లారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్‌ను రద్దుచేస్తామని గతంలో భట్టివిక్రమార్క చెప్పారని, నో ఎల్ఆర్ఎస్.. నో టీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. అదేవిధంగా ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని ఉత్తమ్ చెప్పారని, జనం సొమ్ము దోచుకోవడానికి ఎల్ఆర్ఎస్ తెచ్చారని సీతక్కకూడా అన్నారని పేర్కొన్నారు. ప్రజలపై ఆర్థికభారం మోపడానికి రంగం సిద్ధం చేశారని, రాష్ట్ర ప్రజల ద్వారా రూ.20వేల కోట్లు రాబట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని కేటీఆర్ ఆరోపించారు.

ఉమ్మడి పాలమూరు నేతలతో కేటీఆర్ భేటీ

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి పార్టీ కార్యాచరణపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన ఈ సమావేశంలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నోటిఫికేషన్ విడుదల, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేరును ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత దృష్టికి తీసుకువెళ్లి.. ఆయన పేరును ఖరారు చేయనున్నట్లు సమాచారం.

బయట పడిన చీకటి ఒప్పందం

» సభలో బీజేపీ, కాంగ్రెస్‌ల నైజం వెల్లడి

» చెవిలో పూలు పెట్టిన మోదీ, రేవంత్

» లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి కాంగ్రెస్ సాయం: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఉన్న చీకటి ఒప్పందం మరోసారి బయట పడిందని, ఆదిలాబాద్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి అలై బలై తీసుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మోదీ వద్ద మోకరిల్లడాన్ని.. యావత్ తెలంగాణ చూసిందని, వారిద్దరి మధ్య ఉండే బడే భాయ్.. చోటే భాయ్ బంధం ప్రజల ముందే బహిర్గతమైందన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో సోమవారం మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల కోసం కాంగ్రెస్, బీజేపీల మధ్య అవగాహన కుదిరిందని, ఉత్తర తెలంగాణలో బీజేపీకి కాంగ్రెస్ సహాయం చేస్తుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ ప్రజల చెవిలో రేవంత్‌రెడ్డి కాలీఫ్లవర్ పెడితే.. మోదీ కమలం పువ్వు పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిమితి దాటి రుణం అడిగితే.. కేంద్రం ఇబ్బంది పెట్టిందని.. అదే రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక తీసుకోవడానికి ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ప్రధాని మోదీని సీఎం రేవంత్ ఒక్క మాట కూడా అనరని, మాజీ సీఎం కేసీఆర్‌పై మాత్రం ఒంటికాలితో లేస్తారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ.. అదానీ బంధంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేస్తుంటే.. రేవంత్ మాత్రం అదానీతో ఒప్పందం చేసుకుంటున్నారని, ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతల్లో ఎవరిని నమ్మాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి నిలదీశారు.

జాతీయ ఉద్యాన ప్రదర్శనకు ఖమ్మం రైతులు

ఖమ్మం వ్యవసాయం మార్చి4: బెంగళూరులో జరుగుతున్న జాతీయ స్థాయి ఉద్యాన ప్రదర్శనకు ఖమ్మం జిల్లా నుంచి 50 మంది రైతులు సోమవారం వెళ్లారు. ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు ప్రదర్శన కొనసాగనుంది. దీనికి ఖమ్మం ఉద్యాన శాఖ రైతుల కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసింది. ఈ బస్సు యాత్రను జిల్లా ఉద్యాన అధికారి జి. అనసూయ ప్రారంభించారు. మేలైన కొత్త రకం వంగడాలు, సాంకేతిక సలహాలు, మేలైన సాగు పద్ధతులు జాతీయ స్థాయిలో పండే పంటల వివరాలు ప్రదర్శనలో ప్రదర్శిస్తారు. బెంగళూరు వెళ్లిన వారిలో ఉద్యాన అధికారులు ఏ.వేణు, జి నగేష్, రైతులు నల్లమల వెంకటేశ్వరరావు, వీరబాబు, రవీందర్ రెడ్డి ఉన్నారు.

పేదల గుండెల్లో చెరగని ముద్ర.. రాంరెడ్డి

» ఇల్లెందు, డోర్నకల్ ఎమ్మెల్యేలు కనకయ్య, రామచంద్రర్ నాయక్

కామేపల్లి, మార్చి4: పేదల గుండెల్లో చెరగని ముద్ర దివంగత నేత రాంరెడ్డి వెంకటరెడ్డి అని ఇల్లెందు, డోర్నకల్ ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, రామచంద్రర్ నాయక్ అన్నారు. సోమవారం దివంగత నేత మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి 8వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయనతో పాటు మాజీ ఏఎంసీ ఛైర్మన్ మానుకొండ రాధకిషోర్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

ప్రజా కోర్టులో బీజేపీకి శిక్ష తప్పదు: వ్యకాస



కొత్తగూడెం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా కోర్టులో బీజేపీకి శిక్ష తప్పదని అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్ అన్నారు. సోమవారం మంచి కంటి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటికి హర్యానా, పంజాబ్ రైతులు ఢిల్లీ సరిహద్దులో ఆందోళన చేస్తుంటే వారిపై టియర్ గ్యాస్, రబ్బర్ బులెట్లతో దాడి చేయడం సిగ్గు చేటన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీసభ్యులు అన్నవరపు కనకయ్య, వినోద తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ లక్కీడ్రా విజేతలకు బహుమతులు

ఖమ్మం ఖానాపురంహవేలి మార్చి 4: దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ నిర్వహించిన లక్కీ డ్రా విజేతలను సోమవారం ప్రకటించారు. నగరంలోని నూతన బస్టాండ్‌లో రీజనల్ మేనేజర్ సీహెచ్ వెంకన్న డ్రాతీశారు. మహిళల విభాగంలో సత్తుపల్లి, భద్రాచలం, నర్సంపేట, మహబూబాబాద్ డిపోలకు చెందిన ప్రయాణికులు టి. మణి, పి. సింధు, రాజరాజేశ్వరి, బి. సమ్మక్క, నాగమణి బహుమతులు పొందారు. పురుషుల విభాగంలో సత్తుపల్లి, భద్రాచలం, సత్తుపల్లి, మణుగురు, భద్రాచలం డిపోలకు చెందిన సర్వేశ్వరరావు, వి. శ్రీనివాసరావు, ఎం కన్నయ్య దొర, టి. సురేష్, రవి విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, డిపో మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెసా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

» 'రాంచీ' సదస్సులో గుండాల ఎంపీపీ సత్యం

కొత్తగూడెం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా(పంచాయత్స్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్ ఏరియాస్) చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని గుండాల ఎంపీపీ ముక్తి సత్యం పిలుపునిచ్చారు. మినిస్టర్ ఆఫ్ పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో సోమవారం జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగిన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులైన పెసా యాక్టు ప్రకారం జరగాలని కేంద్రం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. అడవులపై ఆదివాసీలకే హక్కు ఉండాలని సహజ వనరులన్నీ ఆదివాసీలు ఉపయోగించుకునేలా ఏర్పాటు చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా యాక్టును ఉల్లంగించి పాలకులు ఖనిజ సంపదను కొల్లకొడుతున్నారని విమర్శించారు.

తునికాకు సేకరణ టెండర్లు వెంటనే పిలవాలి

» తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం

కొత్తగూడెం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): తునికాకు సేకరణ టెండర్లు వెంటనే పిలిచి ప్రూనింగ్ పనులు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారం పుల్లయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మంచికంటిభవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 194 తునికాకు యూనిట్లకు టెండర్లు పిలవాల్సి ఉండగా కేవలం 26 యూనిట్లకే టెండర్లు ఖరారు చేయడం వల్ల 168 యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. యేటా డిసెంబరు, జనవరి నుంచే సేకరణ సంబంధించి పంటలను అటవీశాఖ ప్రక్రియను ప్రారంభించేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకపోతే సీజన్‌లో జరిగే నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ పాల్గొన్నారు.

ఓఆర్ఆర్ లీజు బేస్ ప్రైస్ రూ.7300 కోట్లు!

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించడంపై నిరుడు ఏప్రిల్ 28న 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో.. 'రాసిచ్చేశారు' అనే శీర్షికతో ప్రచురించిన కథనం రాష్ట్ర రాజకీయాల్లో దుమారం సృష్టించింది. తాము అధికారంలోకి వచ్చాక దీనిపై విచారణ జరిపిస్తామని టీపీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి అప్పట్లో ప్రకటించారు. సీఎం కాగానే దీనిపై హెచ్ఎండీఏ అధికారుల నుంచి పూర్తిస్థాయి నివేదిక కోరారు. టెండర్లు ఆహ్వానించినప్పుడు బేస్‌ప్రైస్‌ను ప్రభుత్వం ప్రకటించకపోయినప్పటికీ.. టెండర్ వేసిన నాలుగు సంస్థల్లో ఐఆర్‌బీ సంస్థ రూ.7272 కోట్లు, దినేష్‌చంద్ర ఆర్ అగర్వాల్ ఇన్‌ఫ్రా రూ.7007 కోట్లు, గవర్ కన్‌స్ట్రక్షన్ రూ.6767 కోట్లు, ప్రస్తుతం టోల్ వసూలు చేస్తున్న ఈగల్ ఇన్‌ఫ్రా రూ.5643 కోట్ల మేర బిడ్‌లను కోట్ చేశాయి. అత్యధికంగా కోట్ చేసిన ఐఆర్‌బీ సంస్థను.. 'మరింత అధికంగా చెల్లిస్తారా?' అని ప్రభుత్వ వర్గాలు కోరగా రూ.7380 కోట్లు చెల్లించేందుకు ఆ సంస్థ ముందుకొచ్చినట్లు అధికారులు ప్రకటించారు. ఓఆర్ఆర్‌పై ఏటా పెరిగే వాహనాలు, 3 నుంచి 4 శాతం మేర పెరిగే టోల్ చార్జీలతో ఏడాదికి కనీసం ఐదు శాతం ఆదాయం పెరిగినా సర్కారుకు భారీగా ఆదాయం పెరుగుతుంది. అయినా.. 30 ఏళ్ల లీజుకు బేస్‌ప్రైస్‌ను రూ.7300 కోట్లుగా నిర్ణయించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా.. ఓఆర్ఆర్ టీవోటీ ఫైనాన్షియల్ బిడ్‌ల ఇనిషియల్ ఎస్టిమేటెడ్ కన్సెషన్ వాల్యూను (ఐఈసీవీ) నిర్ధారించడానికి అప్పట్లో ఏర్పాటు చేసిన ఐఏఎస్ అధికారుల కమిటీయే రూ.7380 కోట్ల లీజు చెల్లించడానికి ఐఆర్‌బీ సంస్థను ఒప్పించినట్లు తెలిసింది. ఈ మేరకు.. గత ఏడాది ఆగస్టు 12 అర్ధరాత్రి నుంచి ఓఆర్ఆర్ ప్రైవేటు సంస్థ లీజులోకి వెళ్లగా, 11వ తేదీనే ప్రభుత్వానికి రూ.7380 కోట్ల చెక్కు అందింది. దాన్ని హెచ్ఎండీఏ ఖాతాలో 12న జమ చేయగా, మరుసటి రోజే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ సొమ్మును రాష్ట్ర ఖజానాకు మళ్లించారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ మహా నగర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు వాడతామని.. అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రకటించారు. కానీ, ఆ సొమ్మును రైతు రుణమాఫీకి వినియోగించినట్లు సమాచారం.

రహదారులు రక్తసిక్తం!

» రోడ్డు ప్రమాదాల్లో 11 మంది దుర్మరణం

కొత్తకోట, సదాశివపేట, పటాన్ చెరు, బోయినపల్లి, మార్చి 4: రాష్ట్రంలో రహదారులు రక్తసిక్తమయ్యాయి! వేర్వేరు జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 11 మంది దుర్మరణం చెందారు. నిశ్చితార్థానికి వెళ్తున్న కుటుంబసభ్యుల కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో అందులోని వారిలో ఐదుగురు దుర్మరణం చెందారు. మరో ఐదుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో చోటుచేసుకుంది. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి పట్టణం బసవన్నకుంటకు చెందిన సలీమాబీ మనవడు అలీకి హైదరాబాద్‌లోని ఓ కుటుంబంతో పెళ్లి సంబంధం ఖాయమైంది. సోమవారం హైదరాబాద్‌లో నిశ్చితార్థం ఉన్నందున సలీమా బీ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం రాత్రి ఎర్టిగా కారులో బళ్లారి నుంచి బయలుదేరారు. అలీ డ్రైవింగ్ చేస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కొత్తకోట సమీపంలోని బైపాస్ రోడ్డులో వారి కారు జాతీయ రహదారి పక్కనున్న చెట్టును ఢీకొంది. కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. దీంతో ఘటనా స్థలంలోనే అబ్దుల్ రెహమాన్ (39), రుమానా (2), సలీమా బీ (95), రోషిణి (4), హసిఫా రిఫాత్ (7 నెలలు) మృతి చెందారు. అలీ, షఫీ, హసన్, ఖదీర్, అబీబ్‌లకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. తర్వాత షఫీ, హసన్, ఖదీర్, అబీబ్‌లను మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. అతివేగం, నిద్రమత్తు ప్రమాదానికి కారణంగా తెలుస్తోందన్నారు. ఈ ప్రమాదంలో చిన్నదెబ్బ కూడా తగలకుండా సమీరా (8) బయటపడింది.

ఇదిలా ఉండగా.. బంధువు అంత్యక్రియలకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులిద్దరూ దుర్మరణంపాలైన ఘటన కామారెడ్డి జిల్లాలో సోమవారం చోటుచేసుకుంది. సదాశివనగర్‌కు చెందిన దంపతులు ఏనుగు జనార్దన్ రెడ్డి(49), ఏనుగు ప్రతిభ (42) మండలంలోని పద్మాజీవాడి గ్రామంలో తమ బంధువు మృతి చెందడంతో అంత్యక్రియలకు స్కూటీపై బయలుదేరారు. పద్మాజీవాడి వద్ద గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి అతివేగంగా ఢీకొట్టడంతో స్కూటీపై నుంచి వారిద్దరూ కింద పడ్డారు. ప్రతిభపై నుంచి వాహనం వెళ్లడంతో ఆమె శరీరం నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మృతి చెందింది. జనార్దన్ కాలుపై నుంచి కూడా వాహనం వెళ్లడంతో కాలు తెగి రోడ్డుకే అతుక్కుపోయింది. అతన్ని వెంటనే హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించిన కొద్దిసేపటికే మృతి చెందాడు. కాగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఐనోల్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో బిహార్‌కు చెందిన సూరజ్(34), ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధర్మేందర్(30) అనే భవన నిర్మాణ కార్మికులు మృతి చెందారు. ఆదివారం రాత్రి పల్సర్ బైక్‌పై పటాన్‌చెరు నుంచి ఐనోల్ మీదుగా కంజర్ల గ్రామం వైపు వెళ్తుండగా గుర్తు తెలియని కారు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ఇదిలా ఉండగా..రోడ్డు పక్కన పార్క్ చేసిఉన్న బొలేరో వాహనాన్ని షేక్ మహ్మద్ హుస్సేన్ (14) అనే విద్యార్థి నడుపుతున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. శనివారం జరిగిన ఘటనలో అతను చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందగా వెనుక కూర్చున్న మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సికింద్రాబాద్‌లోని బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.


వనపర్తి జిల్లా ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

ఔటర్‌పై కారు ఢీకొని.. ఆర్మీ జవాన్ దుర్మరణం

నార్సింగ్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఔటర్ రింగ్ రోడ్డు దాటుతుండగా గచ్చిబౌలి నుంచి ఎయిర్‌పోర్టు వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆర్మీ జవాను మృతిచెందాడు. నార్సింగ్ వద్ద సోమవారం ఈ ఘటన జరిగింది. ప్రమాదం అనంతరం వాహనం ఆగకుండా వెళ్లిపోయింది. మృతుడు గోల్కొండ ఆర్టిలరీ సెంటర్‌లో ఆర్మీ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నారని, అయన పేరు కులాన్ అని నిర్ధారించారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. అయితే కులాన్‌ను ఓ రెడీ మిక్సర్ వాహనం ఢీకొట్టినట్లు సమాచారం. ఘటన తర్వాత కులాన్ మృతదేహం చాలా సేపటి దాకా అక్కడే ఉందని, వాహనదారుల్లో ఎవ్వరూ పట్టించుకోలేదని ఓ పోలీసు అధికారి వెల్లడించారు. మరి.. కులాన్ ఔటర్ రింగ్ రోడ్డువైపుకు ఎందుకు ఎక్కాడు? ఎక్కడికి వెళుతున్నాడు? అనే వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పాదచారులకు ఔటర్ రింగ్ రోడ్డుపైకి ప్రవేశం ఉండదు. కొంతమంది ఎయిర్ పోర్టుకు గానీ, గచ్చిబౌలికి గానీ వెళ్లాలన్నా ఔటర్ రింగ్‌రోడ్డుపైకి ఎక్కి షేరింగ్ ట్యాక్సీలను ఆపి ఎక్కడం లేదా లిఫ్ట్ అడిగి ఎక్కడం చేస్తుంటారు. ఆ రకంగా ఇతను ఎక్కడకైనా వెళ్లేందుకు వచ్చాడా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాళేశ్వరం అక్రమాలపై న్యాయవిచారణ

» కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ సెక్షన్3(1) ప్రకారం ఆదేశిస్తాం


» సుప్రీంకోర్టు లేదా హైకోర్టు మాజీ న్యాయమూర్తితో ఎంక్వైరీ

» మా విజ్ఞప్తి మేరకు ఆరుగురు సభ్యులతో ఎన్డీఎస్ఏ కమిటీ

» హైకోర్టుకు లిఖితపూర్వకంగా నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం

» కాంగ్రెస్ నేత నిరంజన్ పిటిషన్ నాలుగు నెలలకు వాయిదా

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలపై న్యాయవిచారణ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు లిఖిత పూర్వకంగా తెలిపింది. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్-1952 సెక్షన్ 3 (1) అధికారాలను ఉపయోగించుకుని విచారణకు ఆదేశిస్తామని నివేదించింది. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ నేత జి.నిరంజన్ దాఖలు చేసిన పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం సోమవారం మరోమారు విచారణ చేపట్టింది. దీనిపై ఏ నిర్ణయం తీసుకున్నారో తెలియజేయాలన్న హైకోర్టు గత ఆదేశాల మేరకు.. అడ్వొకేట్ జనరల్ ఏ.సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ వాదనను ధర్మాసనానికి తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు అక్రమాలు జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిరుడు అక్టోబర్ 24, 25 తేదీల్లో ప్రాజెక్టును సందర్శించి.. ప్రాథమిక విచారణ చేపట్టిందని.. మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుకు కారణాలు వివరిస్తూ గత నవంబర్ 1న ప్రభుత్వానికి లేఖ రాసిందని తెలిపారు. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు అవసరమని అథారిటీ తన లేఖలో సూచించిందని ఏజీ పేర్కొన్నారు. "డ్యామ్ సేఫ్టీ అథారిటీ లేఖ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తునకు ఆదేశించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రాథమిక దర్యాప్తును పూర్తిచేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. సదరు ప్రాథమిక నివేదిక ఆధారంగా ప్రభుత్వం పలుచర్యలు తీసుకుంది. ఈఎన్సీ (ఐ) రామగుండం ఎన్.వెంకటేశ్వర్లు సర్వీసును టెర్మినేట్ చేశాం. దాంతోపాటు ఈఎన్సీ (జనరల్)ని రాజీనామా చేయాల్సిందిగా కోరాం. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తుది నివేదిక వచ్చిన తర్వాత బాధ్యులైన అధికారులపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటాం." అని వివరించారు. అలాగే.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలంటూ ఫిబ్రవరి 13న రాష్ట్ర ప్రభుత్వం ఎన్డీఎస్ఏకి లేఖ రాసిందని.. ఈమేరకు ఆరుగురు సభ్యులతో ఎన్డీఎస్ఏ ఒక కమిటీని ఏర్పాటు చేస్తూ మార్చి 1న ఆదేశాలిచ్చిందని వెల్లడించారు. బరాజ్‌ల దుస్థితికి కారణాలు.. పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలను కమిటీ సిఫారసు చేయనుందని చెప్పారు. ప్రభుత్వ వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల నేపథ్యంలో విచారణను నాలుగు నెలలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.



ముఖ్యమంత్రి సభస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపాడు, మార్చి 4: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 11న భద్రాచలంలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా బూర్గంపాడు మండల పరిధిలో ఏర్పాటు చేయనున్న పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొంటారని తెలుస్తోంది. సీఎం సభ ప్రాంగణం కోసం బూర్గంపాడు, లక్ష్మీపురం, మోరంపల్లిబంజర గ్రామాలలో గల పలు అనువైన స్థలాలను సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఎమ్మెల్యేతో పాటు డీసీసీ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.



లక్ష్మీపురంలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయం

పోస్టల్ సేవలు వినియోగించుకోవాలి

● కలెక్టర్ ప్రియాంక



ఐడీవోసీలో పోస్టాఫీసును ప్రారంభిస్తున్న కలెక్టర్

కొత్తగూడెం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలందరు పోస్టాఫీస్ సేవలు వినియోగించుకోవాలని అక్కడ లభించే బీమా పాలసీల్లో సభ్యులుగా చేరి తమ భవిష్యత్ కోసం భద్రత ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ప్రియాంక తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రజలు, సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన సబ్ పోస్టాఫీస్‌ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ఈ పోస్టాఫీసులో సేవింగ్స్ అకౌంట్స్, రికరింగ్ డిపాజిట్స్, పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్, మనీ ఆర్డర్, రిజిస్టర్ పోస్టు, స్పీడ్‌పోస్టు తదితర సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఏవో గన్య పోస్టల్ సూపరింటెండెంట్ ఖమ్మం బి. రవికుమార్, అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ కొత్తగూడెం రంజిత్‌కుమార్ చౌదరి, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌నాయక్, పోస్టుమాస్టర్ ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముంచుకొస్తున్న గడువు..

- ముందుకు సాగని రహదారుల నిర్మాణాలు
- అంతర్గత రహదారుల నిర్మాణాలకు ఇసుక కొరత
- కాంట్రాక్టర్లలో గుబులు
- బిల్లుల మంజూరుపై సందేహం

జూలూరుపాడు, మార్చి 4: అంతర్గత రహదారుల నిర్మాణాలపై గడువు కత్తి వేలాడుతుంది. ముంచుకొస్తున్న గడువులోగా పనులు పూర్తి చేయడం ఎలాగని కాంట్రాక్టర్లు తలలు పట్టుకుంటున్నారు. నిధులు మంజూరి అయినప్పటికి పనులు ముందుకు సాగకపోవడానికి ఇసుక సరఫరా కాకపోవడం అడ్డంకిగా మారింది. దీంతో కాంట్రాక్టర్‌లలో గుబులు నెలకొంది. జూలూరుపాడు మండలంలోని పలు పంచాయతీలలో అంతర్గత(సీసీ) రహదారుల నిర్మాణానికి సంబంధించి నిధులు మంజూరి అయ్యాయి. అన్నారుపాడు, గుండ్లరేవు, పాపకొల్లు, జూలూరుపాడు, వెంగన్నపాలెం, పడమటనర్సాపురం, కాకర్ల, కరివారిగూడెం, గుండెపుడి, మాచినేనిపేట



పాపకొల్లులో సీసీ నిర్మాణానికి కంకర పోసిన దృశ్యం

పంచాయతీలలో 31 సీసీ ర హదారుల నిర్మాణాలకు గాను రూ.1.47 కోట్ల నిధులు ఈజీఎస్(ఉపాధి హామీ పథకం) క్రింద మంజూరి అయ్యాయి. నిర్మాణ పనుల బాధ్యత పనులను పంచాయతీ రాజ్ శాఖకు అప్పగించారు. ఇప్పటికే సీసీ రహదారుల నిర్మాణాలకు సంబంధించిన తీర్మాణాలను పంచాయతీల ప్రత్యేక అధికారులు సమర్పించారు. దీంతో కాంట్రాక్టర్‌లు లెవలింగ్ పనులను చేపట్టారు.

ఇసుక కొరతే ప్రధాన అడ్డంకి ..

గోదావరి ఇసుక రవాణా నిలిచిపోవడంతో రహదారుల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. కాంట్రాక్టర్లు లెవలింగ్ చేసి రహదారుల నిర్మాణాలకు గాను కంకర పోసి పనులను పూర్తి చేసినప్పటికి, ఇసుక కొరత వల్ల తదుపరి పనులను చేపట్టకుండా నిలిపివేశారు. ఇసుక సరఫరాకు అడ్డంకులు ఏర్పడడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఇసుకను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లు అధికారులను కోరుతున్నారు. ఇసుక సరఫరా అయితే రహదారుల నిర్మాణ పనులు పూర్తి చేయవచ్చు అని వారు భావిస్తున్నారు.

ముంచుకొస్తున్న గడువు ....

మార్చి31తో ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం గడువు ముగియనుండడంతో కాంట్రాక్టర్లు డోలాయమాన పరిస్థితిలో పడ్డారు. మార్చి 15 లోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులు కాంట్రాక్టర్‌లను ఆదేశిస్తూ ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో ఏమి చేయాలో పాలుపోని పరిస్థితిల్లో కాంట్రాక్టర్లు పడిపోయారు. ఈ నెల ఆఖరు లోగా పనులు పూర్తి అయితేనే కాంట్రాక్టర్లుకు బిల్లులు మంజూరి అయ్యే అవకాశం ఉంది. కాగా పంచాయతీరాజ్ శాఖ అధికారుల ఆదేశాల ప్రకారం ఈ నెల 15 లోగా రహదారుల పనులను పూర్తి చేయకుంటే తమకు రావాల్సిన బిల్లులు వస్తాయో రావో అని కలవర పడుతున్నారు. రోజు రోజుకు గడువు సమీపిస్తుండడంతో సదరు కాంట్రాక్టర్లు ఆందోళనకు గురి అవుతున్నారు. నిర్మాణ పనులకు ఆటంకంగా మారిన ఇసుక కొరతను తీర్చి సరఫరా చేసే విధంగా త్వరితిగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మొర పెట్టుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే గడువులోగా రహదారుల నిర్మాణాలు పూర్తి అవుతాయో లేదో అన్న సందేహం నెలకొంది. తాము వేగవంతంగా పనులను పూర్తి చేయాలంటే ఇసుకను సరఫరా చేస్తేనే సాధ్యమౌతుందని కాంట్రాక్టర్లు అంటున్నారు.

సమస్యను జిల్లా అధికారులకు నివేధించాం

నాగేంద్ర, ఏఈ, పంచాయతీరాజ్ శాఖ

సీసీ రహదారుల నిర్మాణంలో ఎదురౌతున్న సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే రహదారుల నిర్మాణానికి ఇసుకను సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటాం. గడువు లోగా రహదారుల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కృషి చేస్తాం.

వాసవీక్లబ్ సభ్యుడికి

బీఎస్‌ఏ సేవారత్న నేషనల్ అవార్డు

మణుగూరు, మార్చి 4: మణుగూరు వాసవీక్లబ్ సభ్యుడు కడవెండి విశ్వనాథ్‌గుప్తా బహుజన సాహిత్య అకాడమి సేవరత్న నేషనల్ అవార్డు అందుకున్నారు. హైదరబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమి 7వ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో బీఎస్‌ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం మణుగూరు వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సభ్యులు విశ్వనాథగుప్తను ప్రత్యేకంగా అభినందించి శుభకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

● జీరో కరెంట్ బిల్లు రాని వారి కోసం ఏర్పాటు

పాల్వంచ టౌన్, మార్చి 4 : ప్రజాపాలన దరఖాస్తుల్లో సరైన సమాచారం ఇవ్వని వారు, గృహజ్యోతి పథకం ద్వారా మార్చి నెల కరెంట్ బిల్లులో జీరో కరెంట్ బిల్లు రాని వారు సంప్రదించేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశంతో సోమవారం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. జీరో కరెంట్ బిల్లు రాని వారు, ప్రజాపాలన దరఖాస్తు రిసిప్ట్, కరెంట్ బిల్లు, ఆధార్, రేషన్‌కార్డు తీసుకుని హెల్ప్‌డెస్క్‌లో పిర్యాదు చేయవచ్చునని మున్సిపల్‌కమీషనర్ స్వామి ఈ సందర్భంగా తెలిపారు. హెల్ప్‌డెస్క్ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పనిచేస్తుందని ఈ అవకాశాన్ని జీరో కరెంట్ బిల్లు రాని వారు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

పంట మార్పిడి విధానమే రైతులకు లాభసాటి: డీఏవో

పినపాక, మార్చి 4: రైతులు తమ పొలాల్లో పంటలను మార్పిడి చేసుకోవడంతో లాభసాటి వ్యవసాయంగా మార్చుకోవచ్చని జిల్లా వ్యవసాయాధికారి(డీఏవో) బాబూరావు తెలిపారు. సోమవారం పినపాక మండలంలో పర్యటించిన ఆయన ఆయిల్ పామ్ క్షేత్రాలను సందర్శించి, సాగు రైతులతో మాట్లాడారు. రైతులు మారుతున్న ఆధునిక సాగు పద్ధతులకు అనుగుణంగా పంటలను తరచూ మార్పిడి చేయాలని, తద్వారా సాగు భూములకు సారం పెరుగుతుందన్నారు. పలువురు రైతులకు వ్యవసాయాధికారులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, వ్యవసాయాధికారి ఛటర్జీ, ఏఈఓలు కొమరం లక్ష్మణరావు, రైతులు గుణగంటి సమ్మయ్య, రమణారెడ్డి, బి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో మహిళలకు ఆటల పోటీలు

ఇల్లెందుటౌన్, మార్చి 4: అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా సోమవారం ఇల్లెందు సింగరేణి ఏరియాలో మహిళ ఉద్యోగులకు ఆటలపోటీలు నిర్వహించారు. జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో మహిళలకు ఆటపోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు గుర్తించి, అంతర్జాతీయ మహిళాదినోత్సవం రోజు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, సేవాసమతి కమ్యూనికేషన్ కోఆర్డినేటర్, మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

దళారుల దోపిడీని అరికట్టాలి: ఎన్డీ

ఇల్లెందుటౌన్, మార్చి 4: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో దళారుల దోపిడిని అరికట్టాలని, పోలీసులు రైతులపై లాఠీచార్జ్ చేసి అక్రమ అరెస్టులను నిరసిస్తు న్యూడెమోక్రసీ, అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు కొత్తబస్టాండ్ సెంటర్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, ఎన్డీ పట్టణ నాయకులు నాగేశ్వరావు మాట్లాడారు. రైతులపై లాఠీచార్జీని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో ఎన్డీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరావు, వెంకట్రామిరెడ్డి, ప్రకాష్, ఎన్డీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, నర్సింహరావు, వెంకన్న, లాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ నాయకులపై లాఠీఛార్జ్ అమానుషం

జూలూరుపాడు, మార్చి 4: పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం మార్కెట్లో అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో దర్నా చేస్తున్న నాయకులపై పోలీసులు లాఠీఛార్జీ చేయడం అమానుషమని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు వల్లోజి రమేష్ అన్నారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు, నాయకులు మందుల రాజేంద్ర ప్రసాద్, వై. ప్రకాష్, సుదర్శన్ తదితర నాయకులపై లాఠీచార్జీ చేయటాన్ని నిరసిస్తూ సోమవారం జూలూరుపాడులో ఆ సంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ నాయకులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారిని అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్యఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరకుల నర్సింహారావు, వెంకటేశ్వర్లు, నాగయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన జూనియర్ అసిస్టెంట్‌లకు శిక్షణ

మణుగూరుటౌన్, మార్చి 4 : సింగరేణి సంస్థ అంతర్గత ఉద్యోగులు నూతనంగా జూనియర్ అసిస్టెంట్‌లుగా నియామకమైన సందర్భంగా వారికి సోమవారం పైలట్‌కాలనీ ఎంవీటీసీ శిక్షణ కేంద్రంలో ఇండక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్ మాట్లాడారు. తొలుత జూనియర్ అసిస్టెంట్‌లుగా నియామకమైన ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో జూనియర్ అసిస్టెంట్‌లు జాగ్రత్తగా వ్యవహరించాలని, ముఖ్యంగా మహిళలు ఎంతో ఓర్పు, సహనంతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీజీఎం క్వాలిటీ వెంకళరావు, వీటీసీ మేనేజర్ నాగేశ్వరరావు తదితరలు పాల్గొన్నారు.

నూతన దంపతులకు మంత్రి పొంగులేటి ఆశీర్వాదం



దంపతులను ఆశ్వీరదిస్తున్న మంత్రి పొంగులేటి

దమ్మపేట, మార్చి 4: నాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చీకటి ఆదినారాయ ణ కుమారుడి వివాహం ఇటీవల జరగగా రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం వారి నివాసానికి వచ్చి నూతన దంపతులను పొంగులేటి ఆశీర్వదించి వస్త్రాలను బహుకరించారు. అదే గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాజులపాటి కృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, దమ్మపేట సొసైటి చైర్మన్ ఎల్లిన రాఘవరావు, ఆలపాటి రాంచంద్రప్రసాదు, కేవీ సత్యనారాయణ, యర్రగొర్ల రాధాకృష్ణ, కక్కిరాల రమేష్, కొయ్యల ఆచ్యుతరావు, చీకటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోడు రైతులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న పోడు రైతులు

జూలూరుపాడు, మార్చి 4: పోడు రైతులకు అండగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హామీ ఇచ్చారు. మండలంలోని బేతాళపాడు పంచాయతీ పరిధిలోని రాచబండ్లకోయగూడెం గ్రామానికి చెందిన పోడు రైతులు సోమవారం ఎదురుగడ్డలో ఎమ్మెల్యేని కలిసి తమ సమస్యలు వివరించారు. సాగునీరు లేక ఎన్నో ఏళ్లగా ఇబ్బందులు పడుతున్నామని, పోడు భూముల్లో విద్యుత్ బోర్లు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకై ఐటీడీఏ ద్వారా అనుమతులు ఇప్పించాలని కోరారు. అర్హులైన పోడు రైతులందరికి విద్యుత్ బోర్లు మంజూరీ చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

మున్నూరుకాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మున్నూరుకాపుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హామీ ఇచ్చారు. మండలానికి చెందిన మున్నూరుకాపు సంఘం నాయకులు ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బాపట్ల మురళీ ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెంలోని ఎదురుగడ్డలో వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బాపట్ల మురళీ, సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాంశెట్టి రాంబాబు, మల్లెల నాగేశ్వరరావు, ఉపధ్యక్షులు గోపు రామకృష్ణ, తాటికొండ వెంకటరాం ప్రసాద్, సహాయ కార్యదర్శి ఉసికల వెంకటేశ్వర్లు, తోట శ్రీను, రాంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

అశ్వారావుపేట రూరల్, మార్చి 4: విద్యార్థులు పరీక్షల వేళ ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలోరాయాలని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి సూచించారు. అశ్వారావుపేటలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సును నిర్వహించారు. హెచ్‌ఎం స్వప్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ పరీక్షలు దగ్గరపడుతున్న తరుణంలో ఉదయం యోగా చేసుకుని, ప్రశాంతంగా చదువుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది ఉన్నారు.

పినపాక లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా సతీష్

పినపాక, మార్చి 3 : పినపాక మండల లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా మండలంలోని ఏడూళ్లబయ్యారం గ్రామానికి చెందని గడ్డం సతీష్ ఎన్నికయ్యారు. సోమవారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో జరిగిన ఈ ఎన్నికలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే మండల కార్యదర్శిగా సీతంపేట గ్రామానికి చెందిన బండారు నరేందర్, కోశాధికారిగా తోగ్గూడెం గ్రామానికి చెందిన బుస్సి శ్రీనులు ఎన్నికయ్యారు. వీరి ఎన్నికను ధృవీకరిస్తూ సం ఘం బాధ్యులు నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో గాజుల పూర్ణచందరరావు, తారా ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

బూర్గంపాడు, మార్చి 4: హైదరాబాదులోని ట్యాంక్ బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో గల ఐలమ్మ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు వీరన్న, నాయకులు వెంకటేశ్వర్లు, ముత్యాలరావు, రమేష్, రాంబాబు, రమణయ్య, సత్యం, భరత్, సాయి పాల్గొన్నారు.

సోనియా గాంధీ చిత్ర పటానికి..

జూలూరుపాడు, మార్చి 4: రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం అమలు చేయడంతో సోమవారం జూలూరుపాడులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ చిత్ర పటానికి సొసైటీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు లేళ్ల వెంకటరెడ్డి క్షీరాభిషేకం చేశారు. మిఠాయిలను పంచి పెట్టారు.

మాజీమంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి వర్ధంతి

జూలూరుపాడు, మార్చి 4: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి, సుజాతనగర్ మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి వెంకటరెడ్డి 8వ వర్ధంతిని సోమవారం మండలంలోని పాపకొల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు, సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్‌నాయక్, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధనరావు, నాయకులు నున్న కృష్ణయ్య, ధర్మరాజుల వెంకట నారాయణ, నవీన్ రాథోడ్, అరిగెల నర్సింహారావు, చందా పాల్గొన్నారు.

'మావోయిస్టులారా హింసను వీడండి'

దుమ్ముగూడెం మార్చి 4: మావోయిస్టులు హింసను వీడి జనజీవన ప్రవంతిలో కలవాలంటూ దుమ్ముగూడెం పోలీసులు సోమవారం మండలంలోని పలుచోట్ల ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమూల్యమైన జీవితాల్ని నాశనం చేసుకోకండి మా వద్దకు వచ్చి లొంగిపోతే పునరావాసం కల్పిస్తాం. వెంటనే మీ ఇంటికి వెళ్లిపోవచ్చు. హింసను వీడండి.. జనంలో కలవండి.. అంటూ ప్లెక్సీలు కట్టారు. ఎస్‌ఐలు కేశవరావు, గణేష్, సిబ్బంది రాజేష్, నరేష్‌న్నారు.

ద్విచక్రవాహనాల దొంగల అరెస్టు

భద్రాచలం, మార్చి 4: భద్రాచల పట్టణంలో చోరీలకు పాల్పడిన మోటార్ సైకిళ్ల దొంగలను అరెస్ట్ చేశారు. వారి నుంచి ఒక మోటార్ సైకిల్ రికవరి చేసినట్లు సీఐ సంజీవరావు తెలిపారు. భద్రాచలంలోని కూనవరం రోడ్ ఎంవీఐ కార్యాలయం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఇరువురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించినట్లు తెలిపారు. ములుగు జిల్లా, మంగపేట మండలం బ్రాహ్మణపల్లి గ్రా మానికి చెందిన బొబ్బ సూర్యప్రకాష్, భద్రాచలం సీతారామనగర్ కాలనీకి చెందిన చిప్పల సత్యనారాయణ రాజు అనే వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారని ఈ సమయంలో అనుమానంవచ్చి వారిని పట్టుకొని విచారించగా, భద్రాచలంలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘ కార్యాలయము ముందు దొంగలించిన మోటార్ సైకిల్ చర్ల రోడ్, కొత్త మార్కెట్ వద్ద చోరీచేసిన మోటార్ సైకిళ్ల దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నారు. దొంగతనానికి పాల్పడిన బొబ్బ సూర్యప్రకాష్ , చిప్పల సత్యనారాయణ రాజు లను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించామన్నారు.

రాజ్యసభసభ్యుడు రవిచంద్రకు శుభాకాంక్షలు

పాల్వంచ టౌన్, మార్చి 4 : రాజ్యసభసభ్యుడిగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను సోమవారం తన నివాసంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్ కలిసి పూలమొక్క బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థుల చదువుకు చేయూత అభినందనీయం



విద్యార్థి తల్లికి నగదు అందచేస్తున్న కూనంనేని

పాల్వంచ టౌన్, మార్చి 4: ఉన్నత చదువుల కోసం పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఆర్థిక చేయూతనందిస్తున్న మాజీ కౌన్సిలర్, సీపీఐ పట్టణకార్యదర్శి సాయిబాబు సేవలు అభినందనీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రశంసించారు. అడుసుమిల్లి సాయిబాబు తన అత్తమామలైన వెంపటి నర్సింహారావు, అనసూయమ్మ జ్ఞాపకార్థంగా రూ.10వేలను పట్టణ పరిధిరాంనగర్‌కు చెందిన బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి తల్లికి ఎమ్మెల్యే చేతుల మీదుగా సోమవారం సాయిబాబు నివాసంలో అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు నాలుగు సంవత్సరాలు ఈ విధంగా సహాయం అందచేయడం పట్ల సాయిబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా, జిల్లా కార్యవర్గసభ్యులు ముత్యాల విశ్వనాధం, వీసంశెట్టి పూర్ణ, రాహుల్, సుధాకర్, ఎ. వెంకటేశ్వర్లు, గాలి పద్మ, డి. లక్ష్మి, భాను తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ అభినందనీయం

భద్రాచలం, మార్చి 4: రామాలయంలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ నిర్ణయం అభినందనీయమని టీడీపీ మహబూబాద్ పర్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్‌కె అజీమ్ పేర్కొన్నారు. ఆలయం వద్ద మంచినీటి సౌకర్యం, చలువ పందిళ్లు ఏర్పాటు, కూల్ పెయింటింగ్ వేయించడం భక్తులకు ఎంతగానో సౌకర్యంగా ఉందన్నారు. మంచి ఈవోలు ఉన్నప్పుడే మంచి నిర్ణయాలు జరుగుతాయని తద్వారా భక్తులకు ఇబ్బందులు ఉండవని అజీమ్ పేర్కొన్నారు.

రహదారి పనుల ప్రారంభం

దుమ్ముగూడెం మార్చి 4: ఎస్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో లక్ష్మీనగరంలో సీసీ రహదారి పనుల నిర్మాణానికి ఎంపీపీ రేసు లక్ష్మి సోమవారం శంకుస్థాపన చేశారు. పతివాడ జగదీష్ ఇంటి నుంచి అల్లాడి వెంకటేష్ ఇంటి వరకు చేపట్టిన పనును కొబ్బరికాయ కొట్టి మొదలు పెట్టారు. జడ్పీటీసీ సీతమ్మ, మాజీ ఉపసర్పంచి గుడ్ల రాంమోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కణితి రాముడు, జానీపాషా, దామెర్ల శ్రీనివాసరావు, అల్లాడి వెంకటేష్, కొండపల్లి నరేంద్ర, శ్రీను, రాజు పాల్గొన్నారు.

ఏజెన్సీలో విద్యా, వైద్యంపై దృష్టిసారించాలి

కరకగూడెం, మార్చి 4: మండలంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి కొమరం కాంతారావు, టీడీపీ మండల అధ్యక్షుడు సిరిశెట్టి కమలాకర్ సోమవారం తహసీల్దార్ నాగ ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ.. మండలంలో ఆధార్ కేంద్రం లేక పోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలో అనేక గ్రామాలలో తాగునీటి సమస్య ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్య, వైద్య రంగాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు చెర్ప సత్యం పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రుద్రంపూర్, (సింగరేణి) మార్చి 4: సింగరేణి కొత్తగూడెం ఏరియా జేవీఆర్ సీహెచ్‌పీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి. రజాక్ కోరారు. సోమవారం డీజీఎం సోమశేఖర్‌తో కార్మికుల సమస్యలపై చర్చించారు. కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంతోపాటు ఇన్సెంటీవ్, క్యాంటీన్, డస్ట్ అలవెన్సులు చెల్లించాలని కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని డీజీఎం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, నగేష్, రామారావు, బాలాజీ, క్రాంతికుమార్, కోటి, మురళీ, శ్రీధర్, రాజేందర్, రమేష్, సతీష్, రవికుమార్, సురేష్ పాల్గొన్నారు.

పెన్షనర్స్ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

పాల్వంచ టౌన్, మార్చి 4: బుధవారం జరగనున్న జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పాల్వంచ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్. బ్రహ్మారావు, ఎండి. షాబుద్దీన్‌ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పాల్వంచ సంఘ కార్యాలయంలో జరుగు ఈ వేడుకకు రాష్ట్ర అధ్యక్షులు జి. దామోదర్ రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీతోపాటు జిల్లా కమిటీ బాధ్యులు హజరవుతారని తెలిపారు.

హామీ ఇచ్చామంటే.. అమలు చేస్తాం..

- 'గృహజ్యోతి' ప్రారంభోత్సవంలో పినపాక ఎమ్మెల్యే పాయం
- ఇప్పటికే 4 గ్యారంటీలు అమలుచేశాం
- 11న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శ్రీకారం

పినపాక, మార్చి 4: శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను కచ్చితంగా అమలుచేస్తుందని ఇప్పటికే 4 పథకాలు అమలు జరిగాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని ఎల్చిరెడ్డిపల్లిలో గృహజ్యోతి పథకం ప్రారంభోత్సవానికి విచ్చేశారు. ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందంటే..అమలు చేస్తుందంతే అంటూ తమ పార్టీ విధానాన్ని కొనియాడారు. గత ప్రభుత్వం మాదిరి వందల కొద్ది బూటకపు హామీలు గుప్పించి, ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని, అందుకే ప్రజలు వారిని నమ్మలేదని, భవిష్యత్తులో కూడా నమ్మరని అన్నారు. 11 న భద్రాద్రి రాముడి సాక్షిగా పేదోడి ఇంటికలను ఇందిరమ్మ ఇళ్ల రూపంలో 5 వ హామీని నెరవేర్చబోతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభోత్సవానికి భద్రాద్రి జిల్లా వేదిక కానుండడం ఈ జిల్లా వాసుల అదృష్టమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, విద్యుత్ శాఖ ఏఈ కావ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జి రామనాథం, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొర్సా ఆనంద్, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గట్లా శ్రీనివాసరెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉడుముల రవీందర్ రెడ్డి, కస్తూరి లింగయ్య దాట్ల రాజేష్, తోలెం అర్జున్, సాగి సురేష్, నవ్వాతి శ్రీను, బి సాంబశివరావు వీరాస్వామి, వర్మ తదితరులు పాల్గొన్నారు.



జీరో బిల్లును లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే పాయం

బాధిత కుటుంబాలకు పరామర్శ

అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన పోతురెడ్డిపల్లి గ్రామానికి చెందిన తునికి బాబూరావు కుటుంబాన్ని ఎమ్మెల్యే పాయం పరామర్శించారు. అనంతరం పోతురెడ్డిపల్లి గ్రామంలో అరెం చిన్నోడు (30 సం)అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందడంతో మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గొడిశాల రామనాధం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు కొర్సా అనంద్, రవీందర్‌రెడ్డి, చీమల రమేష్, శ్రీరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

మణుగూరుటౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేదికగా పినపాక నియోజకవర్గంలో నిరుపేద ప్రజలకు ఇళ్లు మంజూరు చేయలని ప్రగతిశీల మహిళా సంఘం భద్రాచలం డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శి పెదగోని ఆదిలక్ష్మీ డిమాండ్ చేశారు. సోమవారం మణుగూరులోని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసిన పీఓడబ్ల్యూ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కొడిమ రాదా, ఉన్నం భూలక్ష్మీ, ఎస్‌డీ నాసర్‌పాషా పాల్గొన్నారు.

భూమికి భూమి.. ఉద్యోగం కల్పించాలి

● గ్రామ సభలో రైతుల డిమాండ్ ● రామానుజవరం గ్రామసభ వాయిదా



గ్రామసభలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారిణి సుమ

మణుగూరుటౌన్, మార్చి 4: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసీ ప్రాజెక్ట్ విస్తరణకు రామానుజవరంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పెసా భూ సేకరణ గ్రామసభ వాయిదా పడింది. గ్రామసభలో రైతులు భూమికి భూమి, ఉద్యోగం కల్పించాలని పట్టుబట్టారు. రెవెన్యూ అధికారులు ప్రస్తుతం భూ సేకరణ సర్వేకు సహకరించాలని కోరినా.. ససేమిరా అన్నారు. మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసీ ప్రాజెక్ట్ విస్తరణకు 812 ఎకరాలు గోదావరి నది తీరప్రాంతంలోని భూమి అవసరమని పాల్వంచ భూ సేకరణ అధికారి, సబ్ కలెక్టర్ టీ సుమ పత్రికలలో ప్రకటన చేసిన విషయం విధితమే. ఇందులో బాగంగా సోమవారం రామానుజవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో భూమి కోల్పోయే రైతులు, గ్రామ పెద్దలు, రాజకీయ పక్షాల నాయకుల సమక్షంలో భూ సేకరణ అధికారిణి టి సుమ పెసా గ్రామసభ నిర్వహించారు. ఆమె మాట్లాడారు. రైతులకు అన్యాయం జరగకుండా భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లిస్తామని, రైతులకు ప్రత్యేకమైన డిమాండ్లు ఉంటే వాటిని ప్రభుత్వానికి నివేధిస్తామన్నారు. ప్రస్తుతం భూ సేకరణ నిమిత్తం జరిపే సర్వేకు రైతులు, గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు. అనంతరం రైతులు గ్రామసభపై తమ అభిప్రాయాలను చెప్పాలని కోరారు. దీంతో రైతులందరు గ్రామసభ తీర్మాణానికి ఒప్పుకోకుండా భూమికి భూమి, ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. దీంతో గ్రామసభ తీర్మాణం కాకుండానే వాయిదా పడింది. రైతుల డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, గ్రామసభను నిర్వహించే తేదిని ప్రకటిస్తామని తహసీల్దార్ రాఘవరెడ్డి రైతులకు తెలిపారు. గ్రామసభలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, రెవెన్యూ అధికారులు, రైతులు, గ్రామపెద్దలు, రాజకీయపక్షాల నాయకులు పాల్గొన్నారు.

భద్రాద్రి దేవస్థానంలో ఆడిట్ ప్రారంభం

భద్రాచలం, మార్చి 4: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం నుంచి ఆడిట్‌శాఖకు చెందిన అధికారులు దేవస్థానానికి చెందిన 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లావాదేవీలకు ఆడిట్ నిర్వహిస్తున్నారు. ఈ ఆడిట్ ప్రక్రియలో అధికారులు చక్రవర్తి, రవికుమార్, జమీరుద్దీన్, మమత, జాఫర్, శాంతి, వంశి పాల్గొన్నారు. ఈ నెలాఖరు వరకు ఆడిట్ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

రేషన్‌బియ్యం స్వాధీనం

పాల్వంచ, మార్చి 4: ఇళ్లలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ రైస్‌ను పాల్వంచ రూరల్ పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలోని నాగారానికి చెందిన గోదా మహేష్, చౌగాని తిరుమలరావుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. రేకుల షెడ్లలో నిల్వ ఉంచిన సుమారు 13 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని కనుగొని వాటిని స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

పినపాక ఎంపీవోపై వార్తలకు ఖండన

పినపాక, మార్చి 4: పినపాక మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కే వెంకటేశ్వరరావు పై ఉద్దేశ్యపూర్వకంగా ఆరోపణలు చేసి, ఓ పత్రికలో ప్రచురించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పినపాక మండల కార్యదర్శులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఓ కార్యదర్శిని పంచాయతీ విధుల్లో ఒత్తిడికి గురి చేశాడని ఆరోపణలు వెలువడిన నేపథ్యంలో ఓ పత్రికలో అవినీతి తిమింగలం అని రాసి నిజాయతీపరుడైన తమ అధికారిని, మమ్ములను అవమానపరిచాడని తీర్మాన లేఖలో పేర్కొన్నారు.